PHONE 2788 GRAMS MURSOKS
WHITE HORSE SOAP
ముర్సిని అగ్రస్థానము
పోగొట్టుటలో వహించినది
వైట్ హార్స్ సబ్బులు
Distributors For Andhra Pradesh:-
M/S Sivakoti Lakshmi Narasimham
Market Square, Vijayavada.

Regd No. M 1118

ఆంధ్రపత్రిక

సంపుటం 48 సంచిక 31

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

మంగళవారం 2-5-1961 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఉబ్బసమునకు
పెంటుజ్ మాల్
(బెల్లో నా లేకుండా)
1. తీవ్రతను త్వరగా తగ్గించును.
2. వాడినతర్వాత గుండెలో మంట, పోటుండదు.
3. క్రమంగా వాడినచో జబ్బు తగ్గిగా.
ఆంధ్ర డిస్ట్రిబ్యూటర్లు:
దాదా & కంపెనీ (ఆంధ్ర)
పోస్టు బాక్సు నెం: 131
విజయవాడ - 1.

లావోస్ సమస్య పరిష్కారమయ్యే అవకాశం దాదాపు సన్నగిలినట్లే

14 రాజ్యాల జెనీవా సమావేశంపట్లు రాజు వైఖరిలో మార్పు

అమెరికా విదేశాంగశాఖాధికారుల ప్రకటన: శాంతిస్థాపన చర్చలకు సిహనౌక్ స్వస్తి

వాషింగ్టన్, మే 2: లావోస్ లో యుద్ధవిరమణకు కమ్యూనిస్టులు చేస్తున్న జాప్యంవల్ల లావోస్ రాజు సావంగ్ పతనకు బాగా తెలిసివచ్చి 14 రాజ్యాల మహాసభపై మోజు పోయిందని అమెరికా విదేశాంగ శాఖాధికారులు నిన్న ఇక్కడ సూచించారు.

లావోస్‌పై అంతర్జాతీయమహాసభ ప్రతిపాదనను కంబోడియా ప్రధాని ప్రిన్స్ సిహనౌక్ ఉపసంహరించుకొనడం వియన్‌తియేన్ లో ఆశ్చర్యం కలిగించింది. లావోస్ సమస్యావిషయానికి అవకాశాలు దాదాపు పూజ్యమేనని వియంతియేన్‌వర్గాలవారు భావిస్తున్నారు.

సిహనౌక్ ప్రకటన లండన్‌లోకూడా సంభ్రమాశ్చర్యాలు కలిగించింది 14 రాజ్యాల మహాసభ జరగడం ఇక సందేహాస్పదమేనని అక్కడ అనుకొంటున్నారు.

చతుర్దశ రాజ్య మహాసభ ఆహ్వానాలను రాజుసలహాపై ఉపసంహరించుకొంటున్నానని కంబోడియా రాజ్యాధినేత ప్రిన్స్ నరోత్తమసిహనౌక్ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించిన సందర్భంలో అమెరికావిదేశాంగశాఖాధికారులు పైవిధంగా అన్నారు.

లావోస్‌లో యుద్ధరంగం సమీపంలో జరిగే సంప్రతింపులలో రాజు పేరు విషయాలు మాత్రమే ప్రస్తావించబడకపోవని కమ్యూనిస్టులు ప్రతిపాదించినట్లు విదేశాంగశాఖాధికారులు ప్రత్యేకంగా పేర్కొన్నారు.

లావోస్ పడిపోయేలో సమావేశమయ్యే జెనీవాధికారులు రాజకీయాలపై చర్చించాలనడం ఆస్వాభావికమని అయితే జెనీవా మహాసభవంటి వాటిల్లో ఆ అంశాలు చర్చకు రాగలవని తెలియజేశారు.

బ్రిటన్, రష్యాల అభిప్రాయభేదం

లండన్, మే 2: 1954 లో ఏర్పాటైన లావోస్ యుద్ధవిరమణ పర్యవేక్షక సంఘం లావోస్‌కు సరాసరి వెళ్ళిపోవడానికి బ్రిటన్ పూర్తిగా సన్నద్ధమవుతుందని, సోవియెట్ యూనియన్‌కుటుకు అటువంటి అభిప్రాయాన్ని కలిగివుండలేదని నిన్న నిక్కడ వెల్లడయింది

బ్రిటన్ విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ ఎడ్వర్డ్ హీత్ నిన్న పార్లమెంటులో ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ పైవిషయం వెల్లడించారు.

శాంతి కృషి "టాస్" కథనం

మాస్కో, మే 2: లావోస్ లో యుద్ధవిరమణకు బాన్‌కాం ప్రభుత్వం పూనికవహించడం, సుహృద్భావంతో కృషిచేయడం వామపక్షమైన నియోలావో హక్సత్ మెచ్చుకొంటున్నదని సోవియెట్ వార్తాసంస్థ "టాస్" నిన్న ప్రకటించింది.

మితవాదపక్ష ప్రతినిధులతో రాజీ సంభాషణలు జరిపేందుకై వాంగ్ లింగ్ పద్దకల వామాన్‌కు వెంటనే వెళ్లవలసిందని తమ ప్రతినిధులను నియోలావో హక్సత్ (పథేట్ లావోయొక్క రాజకీయశాఖ) ఆదేశించింది.

పథేట్ లావోసేనాని కెప్టెన్ కాంగ్ లీ, వామాన్‌లో యుద్ధవిరమణ సంప్రతింపులు జరుగదగునని సూచించి వున్నారు.

భద్రతాసంఘంతో కెనెడీ చర్చలు

వాషింగ్టన్, మే 2: లావోస్ సమస్యపై జాతీయ భద్రతాసంఘంతో అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ నిన్న తిరిగి చర్చించారు. పదిగోజులలో ఇట్టి సంప్రతింపులు జరపడం ఇది నాల్గవ సారి.

ఆగ్నేయ ఆసియా సమస్యగురించి, అణ్వస్త్రపాటవ పరీక్షానిషేధం గురించి సంభాషణలు జరిగినట్లు అధ్యక్షకార్యాలయం ప్రకటించింది.

అణ్వాయుధ పాటవపరీక్షా నిషేధంపై ఒప్పందానికి అవకాశాలు అంతగా కన్పించడంలేదని అధ్యక్షుడు కెనెడీ ఈమధ్య ప్రకటించారు. దీనిపై శ్రీ కెనెడీ, ఆయన సలహాదారులూ చర్చించినట్లు తెలుస్తున్నది.

"లావోషియనుల మహాసభ"

లావోస్ రాజు వైఖరి వివరణ

వియన్‌తియాన్, మే 2: లావోస్‌లో అంతర్యుద్ధం నిలిపివేసేందుకు ఎట్టి అంతర్జాతీయ మహాసభ అవసరంలేదని లావోస్ రాజు అభిప్రాయపడుతున్నట్లు నిన్న నిక్కడ తెలియవచ్చింది.

కంబోడియా రాజ్యాధినేత ప్రిన్స్ నరోత్తమసిహనౌక్ విలేకరులతో ముచ్చటిస్తూ లావోషియనులు పాల్గొనే మహాసభ తప్ప మరే అంతర్జాతీయ మహాసభ అయినా అక్రమమైనదని, ఏ విదేశీ మహాసభ అయినా లావోస్‌ను సేరక్షేత్రంగా పరిగణిస్తుందని తాను అభిప్రాయపడుతున్నట్లు లావోస్ రాజు చెప్పినారని వక్కాణించారు.

సవంగ్ రాజు వైఖరి దృష్ట్యా లావోస్‌పై చతుర్దశ రాజ్య మహాసభ జరగాలనే ప్రతిపాదనను ఉపసంహరించుకొంటున్నానని, లావోస్‌లోని వివిధవర్గాల యుద్ధవిరమణ చురతులపై చర్చించేందుకై నామ్‌పెన్‌లో సమావేశం కాదగునని తన నూచన కూడా ఉపసంహరించుకొంటున్నానని తెలియజేశారు.

చతుర్దశరాజ్య మహాసభ జరుగవలెనని ప్రిన్స్ సిహనౌక్ లోగడ చేసిన ప్రతిపాదన నమ్మకొని బ్రిటన్, రష్యాలు జెనీవాలో మే 12 వ తేదీన అంతర్జాతీయ మహాసభకు సన్నాహాలు చేస్తున్నది.

సిహనౌక్ ప్రకటనవల్ల లావోస్‌లో శాంతి స్థాపించబడగలదా? అన్న కొత్త సందేహం ఉదయించింది.

లావోస్ లో ప్రథమశ్రేణి సైన్యాలమధ్య యుద్ధం గురించి ఎట్టి వార్తలు చేరలేదు కాని ఆదివారం నాడు కూడా తిరుగుబాటుదారులు దాడులు జరిపినట్లు పాశ్చాత్య వర్గాలు ఆరోపించినవి.

వియన్‌తియాన్ లువంగ్ ప్రభుత్వంపై వంగ్ లింగ్ సమీపాన ఆదివారం నాడు ప్రభుత్వదళాలు సైనిక చర్యలు జరిపినట్లు తిరుగుబాటుదారుల సేనాని కెప్టెన్ కాంగ్ లీ చెప్పినట్లు "టాస్" ప్రకటించింది.

లావోస్‌రాజుతో హారిమన్ గోష్ఠి

అమెరికా అధ్యక్షుడి సంచారరాయబారి శ్రీ అవెరెల్ హారిమన్ ఆదివారం నాడు లువంగ్ ప్రభంగ్‌లో లావోస్ రాజు సవంగ్ వథానాతోను, ప్రిన్స్ నరోత్తమతోను లావోస్ సమస్యపై చర్చించారు.

సవతుల కయ్యం; భర్త ఆత్మహత్య

సైయిల్‌కోట్, మే 1: సవతుల కయ్యం తీర్చలేక, 35 ఏళ్ళ ఎహ్సాన్ రివాల్వర్ ప్రేల్చుకుని హత్య చేసుకున్నాడు. అతని భార్య లిద్దరూ అతి చిన్న విషయంపై తీవ్రంగా పోట్లాడుకోవటం ప్రారంభించారు. ఎహ్సాన్ వారిని సమాధానపరచటానికి ఎంత ప్రయత్నించినా లాభం లేకపోయింది. చివరికతడు, రివాల్వర్ తీసుకుని, పోట్లాట మానకపోతే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. కాని సవతు లిద్దరూ ఆ మాటలను లక్ష్యపెట్టలేదు. నిస్సహాయస్థితిలో అతడు కడుపుకు గురిపెట్టి రివాల్వర్ ప్రేల్చుకున్నాడు. వెంటనే వారు జగడంయాని అతనిని ఆస్పత్రికి తీసుకుని వెళ్లారు. కాని అతడు త్రోవలోనే మరణించాడు.

ఏప్రిల్ 27 న రాష్ట్రపతి బహూకృతి పట్టాలను ఇచ్చారు. చిత్రంలో కుమారి ఎవెంజిలైన్ లజారస్‌కు పద్మశ్రీ బిరుదుపట్టాన్ని రాష్ట్రపతి ఇస్తున్నారు.

సాధారణ ఎన్నికలు:

అభ్యర్థులవిషయమై ప్రజాభిప్రాయం తెలుసుకునే పర్యవేక్షకులు

ఎన్నికలసంఘంచే 20 జిల్లాలకు ఏకగ్రీవ నియామకం

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి]

హైదరాబాద్, మే 2: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికలసంఘం నిన్న సాయంత్రం ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యం. పల్లంరాజుగారి అధ్యక్షతను సమావేశమై వచ్చే ఎన్నికలకు ప్రస్తుతము ప్రతిపక్షం క్రిందవున్న 48 శాసనసభా నియోజకవర్గములకు అభ్యర్థులను సూచించే సందర్భమున ప్రజాభిప్రాయముకు తెలుసుకొనుటకుగాను 20 జిల్లాలకు ఏకగ్రీవముగా పర్యవేక్షకులను నియమించారు.

ఎన్నికలసంఘం సభ్యులు శ్రీయుతులు అల్లూరి సత్యనారాయణరాజు, పి. బసిరెడ్డి, పి. వి. నరసింహారావు, కె. బ్రహ్మానందరెడ్డి, పి. వి. జి. రాజు, ఎ. సి. సుబ్బారెడ్డి, జె. వి. నరసింగరావు, వి. బి. రాజు. ఉద్యోగరీత్యా ఎన్నికలసంఘం సభ్యులైన శ్రీ పళ్ళంరాజు, ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య సమావేశానికి హాజరయ్యారు.

48 శాసనసభా నియోజకవర్గములకు 3 పార్లమెంటరీ నియోజకవర్గములకు అభ్యర్థులు దరఖాస్తులు పంపుకొనుటకు మే 31 ఆఖరు తేదీగా నిర్ణయించారు.

ఈ క్రిందివారిని ఆయా జిల్లాలకు పర్యవేక్షకులుగా ఏర్పాటు చేశారు.

శ్రీకాకుళము: శ్రీయుతులు టి. వీరభద్రరావు, జి. జగన్నాథరాజు.

విశాఖపట్నం: శ్రీయుతులు ఎ. చక్రధర్, యం. నాగేశ్వరరావు.

తూర్పు గోదావరి: శ్రీయుతులు కె. యస్. నారాయణ, ఎ. వెంకట్రామయ్య.

పశ్చిమగోదావరి: శ్రీయుతులు యం. సూర్యనారాయణ, జి. బ్రహ్మయ్య.

కృష్ణాజిల్లా: శ్రీయుతులు పొండురంగారెడ్డి, పి. నరసింగరావు.

గుంటూరు: శ్రీయుతులు యన్. పి. చంగల్వరాయనాయుడు, ఎ. సంజీవరెడ్డి.

నెల్లూరు: శ్రీ పి. వెంకటసుబ్బయ్య, శ్రీ ఆర్. నాదమునిరెడ్డి.

చిత్తూరు: శ్రీ పి. యన్. అప్పారావు, శ్రీ ఎ. చిదంబరరెడ్డి.

కర్నూలు: శ్రీ బి. సత్యనారాయణరావు, శ్రీ పై. ఆదినారాయణ రెడ్డి.

అనంతపురం: శ్రీ మూర్తిరాజు, శ్రీ కె. వి. ఎస్. పద్మనాభరాజు.

కడప: శ్రీ మల్లు సుబ్బారెడ్డి, శ్రీ బి. ఆదినారాయణ.

అదిలాబాద్: శ్రీ యర్రం సత్యనారాయణ, శ్రీ యన్. వి. జగన్నాథం.

కరీంనగర్: శ్రీ అలిఫ్ ఖాన్, శ్రీ యం. ఆనందం.

మెదక్: శ్రీ ఇ. లక్ష్మారెడ్డి, శ్రీ వి. సి. కేశవరావు, సుబ్రహ్మణ్యం నాయుడు.

మహబూబ్ నగర్: శ్రీ డి. రామానుజరావు, శ్రీ డి. హనుమంతరావు.

నల్గొండ: శ్రీ పెంకట నరసింహాచారి, శ్రీ భోజ్ రెడ్డి.

వరంగల్లు: శ్రీ కె. రామచంద్రారెడ్డి, శ్రీ పై. ఎస్. రావు, శ్రీ ఎస్. చెన్నారెడ్డి.

హైదరాబాద్, సికింద్రాబాద్: శ్రీ పి. వి. రాజేశ్వరరావు, శ్రీ కె. పున్నయ్య.

హైదరాబాద్ జిల్లా: శ్రీ కె. సుదర్శన్, శ్రీ జె. సి. నాగిరెడ్డి.

నిజామాబాద్: శ్రీ వి. పాకయ్య, శ్రీ ఎ. బలరామ్ రెడ్డి.

ఖమ్మం: శ్రీ కె. వి. ప్రతాప రెడ్డి, శ్రీ కె. జనార్దన రెడ్డి.

భాయీ సాబ్

"మీ ఆఫీసుకు మీ రేకదా పెద్ద! మరి, యజమానికి ఈ బహుమతుల గొడవేమిటి?"

పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీకి ఇద్దరు ఉపనాయకులు

ప్రధాని నెహ్రూ ప్రతిపాదనకు ఆమోదం: ఎన్నిక ఆగస్టు నాటికి వాయిదా

కార్యవర్గానికి నామినేషన్లు దాఖలు

న్యూఢిల్లీ, మే 1: పార్లమెంటు ఉభయ సభలనుంచి ఒక్కొక్కరు చొప్పున ఇద్దరు ఉపనాయకులను ఎన్నుకునేందుకు వీలుగా పార్టీ నిబంధనావళిని సవరించాలని ప్రధాని నెహ్రూ చేసిన ప్రతిపాదనను కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ నేడు ఆమోదించింది. నిబంధనావళికి చేయదగు మార్పులను పార్టీ కార్యవర్గం వచ్చే పార్లమెంటు సమావేశంనాటికి తెలియజేయాలని కూడా శ్రీ నెహ్రూ సూచించారు.

కనుక పార్టీ ఉపనాయకుని ఎన్నిక సమస్య ఆగస్టునాటికి వాయిదాపడినట్లయింది. ముగ్గురు కార్యదర్శులు, ఒక కోశాధికారి, 24 మంది కార్యవర్గ సభ్యుల, ఎన్నికకై నేడు నామినేషన్ పత్రాలు దాఖలైనాయి. రేపు తేదీన పోటీగల జరుగుతుంది.

నిబంధనావళి సవరణ విషయం ప్రాతిపదికపై కార్యవర్గం పరిశీలిస్తుంది. ఉపనాయకులిద్దరిని ఎన్నుకోవాలా, నియమించాలా, అన్న విషయం, ఉపనాయకులను ఏటా ఎన్నుకోవాలా లేక ఐదేళ్లకొకసారా అన్న విషయం, ప్రస్తుతం అనగా ఎన్నికలు జరిగేవరకు ఉపనాయకులను ఎన్నుకోవాలా, నియమించాలా? అన్న సంగతీ, మొదలైన విషయాలు కూడా ఈ కార్యవర్గం పరిశీలించాల్సి వుంది.

నిబంధనావళి కొద్దిగా మార్పడం వలన పెద్దవస్తుం ఏమీ వుండదని 1958 లో మౌలానా ఆజాద్, గోపాలస్వామి అయ్యంగారు, ఇరువురూ ఉపనాయకులుగా వ్యవహరించారని తెలిపారు.

పార్టీ సమావేశ మవగానే శ్రీ నెహ్రూ తమ సూచనలను వినిపించారు. వాటిపై జరిగిన చర్చలో శ్రీ కమలనయన్ బజాజ్ మాట్లాడుతూ పార్టీ నాయకునితోపాటు ఉపనాయకుని కూడా ఐదేళ్లకొకసారి ఎన్నుకోవాలని సూచించారు. సమస్యను వాయిదా వేయడంకంటే నాయకుడు చేసిన సూచనపై పార్టీ ఏదో ఒక తుదినిర్ణయం తీసుకోవాలని శ్రీ త్యాగి కోరారు.

శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ ఉపనాయకత్వింగురించి కొన్ని పత్రికలు చెప్పే తప్పుడు అర్థాలను ఆధారంగా తీసుకోవద్దని సభ్యులను కోరారు. ఎన్నికల జాబితాగురించి తుది నిర్ణయాలు చేయవచ్చున్న శ్రీ నెహ్రూ సూచనను పార్టీ ఆమోదించింది.

శ్రీ నెహ్రూ సూచన పార్టీకి మేలు చేయగలదని శ్రీ తిరుమలరావుఅన్నారు.

1960-61 నివేదికను పార్టీ నేడు ఆమోదించింది. పెరుగుతున్న దేశ జనాభాను దృష్టిలో వుంచుకుని ప్రభుత్వం తన ప్రణాళికలను సరిచేసుకోగలదని ఈ నివేదిక ఆశాభావం ప్రకటించింది. భారత భూభాగంపై జరిగిన చైనా దురాక్రమణ ఇంకా అలాగే వున్నదని నివేదిక పేర్కొన్నది.

మద్రాస్ హైకోర్టు ప్రధానన్యాయమూర్తి

శ్రీ ఎస్. రామచంద్రయ్యర్ నియామకం

న్యూఢిల్లీ, మే 1: శ్రీ పి. వి. రాజమన్నార్ మే 10 న పదవీ విరమణచేసినప్పటినుంచి తిరిగి ఉత్తర్వులు జారీ అయ్యేవరకు మద్రాసు హైకోర్టు ప్రధానన్యాయమూర్తివిధులను నిర్వహించటానికి హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎస్. రామచంద్రఅయ్యర్‌ను రాష్ట్రపతి నియమించినట్లు దేశీయాంగ వ్యవహారాలశాఖ నేడొక ప్రకటన చేసింది.

మైసూరు కార్మికనాయకుని నిరాహారదీక్ష

మైసూరు, మే 1: పక్షపాతరహిత న్యాయమండలి సిఫార్సులు అమలుపరచాలని కోరుతూ స్థానిక మిల్లు కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు కె. పుట్టస్వామి నేడు మిల్లుబయట నిరాహారదీక్ష ప్రారంభించాడు.

లియోపాల్డ్ విల్లికి షోంబే తరలింపు

కేంద్రాధికారం ధిక్కరించిన నేరానికి నిరవధిక నిర్బంధం: అధికారుల హెచ్చరిక

లియోపాల్డ్‌విల్లే, మే 1: కటాంగా అధ్యక్షుడు షోంబేను నేడు ఇక్కడికి తీసుకొని వస్తున్నారు. శ్రీ షోంబే ప్రస్తుతం కోకిల్ హత్ విల్లేలో అరెస్టులో ఉన్న విషయం తెలిసిందే. లియోపాల్డ్‌విల్లేకి తీసికొనివచ్చిన తరువాత కూడ ఆయనను నిర్బంధంలోనే ఉంచుతారు.

కాంగో కేంద్రప్రభుత్వాధికారాన్ని తృణీకరించినందుకు, స్వంత నాణాలను ముద్రించినందుకు, ఉత్తర కటాంగాపై దాడి జరిపినందుకు శ్రీ షోంబేపై విచారణ జరుగనున్నది.

షోంబేను లియోపాల్డ్‌విల్లేలోని బింజా సైనికస్థావరంలోని ఒక చిన్న గృహంలో ఉంచుతారు. ఆ గృహానికి విపరీతమైన కాపలా కూడ ఉంటుంది.

ఇది ఇలాఉండగా జనరల్ మొబుటూ మటాడీ రేపుకు ఐక్యరాజ్యసమితి దళాల పునరాగమనాన్ని ఇప్పటిలో అనుమతించకపోవచ్చునని తెలుస్తున్నది. ఇటీవల ఆయన మటాడీకి వెళ్ళి వచ్చారు.

మే 1 వ తేదీ మధ్యాహ్నంవరకూ శ్రీ షోంబే కోకిల్ హత్ విల్లేలో నిర్బంధంలోనే ఉన్నట్లు ఆయనను జనరల్ మొబుటూకు చెందిన పారాట్రూప్ దళాలు కాపలా కాస్తున్నట్లు కోవిల్ హత్ విల్లేనుంచి ఇంతకు ముందు వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది. నేటి రాత్రే శ్రీ షోంబేను లియోపాల్డ్‌విల్లేకి విమానంలో చేర్చనున్నట్లులియోపాల్డ్ విల్లే లో పదంతులు వ్యాపించాయని ఒక కాంగోలీ వార్తాసంస్థ ప్రకటించింది. కాంగో కేంద్రప్రభుత్వం శ్రీ షోంబేను నిరవధికంగా నిర్బంధంలో ఉంచగలదని వెదిరించింది.

కటాంగా రాజధాని అయిన ఎలిజబెత్ విల్లేలో కటాంగామంత్రి వర్గం నేటి మధ్యాహ్నం సమావేశమై సంక్లిష్ట పరిస్థితిని గురించి చాలాకాలం తీవ్రంగా చర్చించింది. అయితే చర్చల అనంతరం ఏ విధమైన ప్రకటనా చేయలేదు.

కటాంగా ఆంతరంగికమంత్రి శ్రీ గోడ్ ఫ్రాయిడ్ మునుంగో పోలీసు అధికారులు, పాలక అధికారులు, కంపెనీ ప్రతినిధులు ఉన్నతిస్థాయి సమావేశంలో నేడు ప్రసంగిస్తూ కటాంగాలో శాంతిని పరిరక్షించవలసిందని విజ్ఞప్తిచేశారు.

పోలీసు సైనిక గస్తీదళాలు నేటి రాత్రి ఎలిజబెత్ విల్లే నగరవీధులలో గస్తీ తిరిగాయి. పైకి అంతా ప్రశాంతంగానే ఉంది. ఏ విధమైన సంఘటనలూ సంభవించాయని వార్తలందలేదు.

కాంగోలో పరిస్థితిని పరిశీలించి సమితి ప్రధాన కార్యదర్శికి నివేదిక సమర్పించే నిమిత్తం శ్రీ నరసింహన్ రేపు ఇక్కడికి వస్తున్నారు. శ్రీ నరసింహన్ ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్షెల్డ్‌కు సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

శ్రీ షోంబే నిర్బంధం విషయం ప్రస్తావించి లియోపాల్డ్ విల్లేలోని సమితి ప్రతినిధి ఒకరు 'ఇలాంటి సందర్భాలలో సరియైన లాంఛనాలు అనుసరింపబడేటట్లు, చట్టబద్ధమైన కార్యవిధానాన్ని అనుసరించేటట్లు చూడటం మాత్రమే సమితి కర్తవ్యం' అని అన్నారు.

ఈ పరిస్థితులు ఇలా ఉండగా కోకిల్ హత్ విల్లేలోని కౌండ్ టేబిల్ సమావేశ కార్యక్రమం అనుకున్నదానికన్నా చాల త్వరితంగా సాగిపోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. బుధవారంనాడు కాని లేక గురువారంనాడు కానీ సమావేశం పూర్తకావచ్చునని తెలుస్తున్నది.

శ్రీ పోల్ విదేశీ సలహాదారులను బహిష్కరించే విషయంపై వ్యాఖ్యానిస్తూ కాంగోలీ వార్తాసంస్థ తన ప్రతినిధులలో ఒకరు ఈ బహిష్కరణ ఉత్తర్వును సమర్థిస్తూ కాంగోలీ నాయకులు జరిపిన చర్చలను అధికార పూర్వకంగా నమోదు చేసినట్లు ప్రకటించింది.

కటాంగా అధ్యక్షుడు శ్రీ షోంబే అరెస్టు ఎడల నేడు బ్రిటిష్ కామన్స్ సభలోని దక్షిణపక్ష పార్లమెంటు సభ్యులు నిరసన తెలియచేశారు. కాంగో కేంద్రప్రభుత్వంనుండి శ్రీ షోంబేను విడుదల చేయించటానికి బ్రిటిష్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వీరు అభ్యర్థించారు.

కన్సర్వేటివ్ పక్షానికి చెందిన దక్షిణపక్షపు తీవ్రవాది శ్రీ ఆంటోనీ ఫెల్ మాట్లాడుతూ షోంబే విడుదలఅయ్యేవరకూ కాంగో ఖర్చుల నిమిత్తం బ్రిటిష్ సమితికి ఒక్కపైసాకూడ చెల్లించరాదని అన్నారు. శ్రీ బిగ్స్ జేబిడ్ సన్ అనే మరో కన్సర్వేటివ్ సభ్యుడు శ్రీ ఆంటోనీని సమర్థిస్తూ సమితి కటాంగా ప్రభుత్వాన్ని భిన్నంచేసి నాశనంచేయ చూస్తున్నదని ఆరోపించారు. ప్రస్తుత కటాంగా ప్రభుత్వము వివిధ జాతులతో కూడిన ప్రమోగమని ఆయన ఆభివర్ణించారు. శ్రీ షోంబేను నిస్సహాయుడిగా ఎత్తుకొని పోయి నిర్బంధించిందని కాంగో ప్రభుత్వానికి గట్టిగా తెలియచేయాలి అని శ్రీ రిజినాల్డ్ పేగెట్ అన్నారు.

బ్రిటన్ విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ ఎడ్వర్డ్‌హీత్ దక్షిణపక్షీయులకు సమాధానమిస్తూ కాంగోలీ ప్రభుత్వ నాయకులు ఇంకా లియోపాల్డ్‌విల్లేకి తిరిగి రాలేదని అందువల్ల ప్రస్తుత పరిస్థితిని సరిగా అంచనా కట్టలేకపోతున్నామని అన్నారు. "ఒకఅంగీకారాన్ని కుదుర్చుకోవటానికిగాను కాంగో నాయకులు ఒకచోట సమావేశం కావాలని మనం సదా అభ్యర్థిస్తూ వచ్చాం. నాయకుల మధ్యం సామరస్యం ఏర్పడే విషయంలో ఏ విధమైన జోక్యం సంభవించినా శోచనీయమే" అని శ్రీ ఎడ్వర్డ్‌హీత్ అన్నారు.

కృష్ణానదీ ప్రవాహ జలాల అభివృద్ధి

పరిశీలనకు నిపుణులసంఘాన్ని నియమించాలని కేంద్రం ఆలోచన

న్యూఢిల్లీ, మే 1: కృష్ణానదీ ప్రవాహప్రాంతంలో నీటి సద్వినియోగ అభివృద్ధిపరచటానికిగల అవకాశాలను గురించి పరిశీలించే నిమిత్తం ముగ్గురు నలుగురు సాంకేతిక నిపుణులతో ఒక సంఘాన్ని నియమించాలని భారతప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

ఈ సంఘంలో ఎవరెవరిని నియమించేది ఖరారైన పిమ్మట సుమారు ఒకవారం గోజులో అధికారప్రకటన ఒకటి వెలువడవచ్చునని తెలుస్తున్నది.

కృష్ణా గోదావరి జలాల పంపిణీని గురించిన అంతర్రాష్ట్ర వివాదాన్ని పరిష్కరించటానికి వీలుగా యీసాంకేతిక పరిశీలన ఉద్దేశింపబడ్డట్లు భావిస్తున్నారు.

కృష్ణానదీ పరివాహ ప్రాంతంలో నీరుసమృద్ధిగా లభించినప్పుడు ఆయా రాష్ట్రాల అవసరాలను తీర్చటానికి ఒక సూత్రాన్ని రూపొందించటం కష్టం కాదని అధికారవర్గం వారొకరు తెలియజేశారు.

ఆయారాష్ట్రాలతో సంప్రదించిన మీదట భారత ప్రభుత్వం యీ చర్యను గురించి నిర్ణయించినట్లు తెలియవచ్చింది.

ఒకకాలువద్వారా గోదావరినీటిని కృష్ణలోకి ప్రవహింపజేసి కృష్ణానదీ ప్రవాహాన్ని పెంపొందించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

మీకు కావలసిన అందమైన అన్ని రకముల చీరలు చాలా తక్కువ ధరలో ఖరారు ధరమీద మావద్ద దొరకును.
మాయా 69, రతన్ బజారు, మద్రాసు-3.

HINDUSTAN BIBLE INSTITUTE
2. Madavukkam Tank Road,
Kilpauk, Madras-10.
Offers 2 Years' Certificate and 3 years' Diploma Courses in English medium. Only born-again Christian young men and young women with S.S.L.C. qualification admitted. Apply for Prospectus and Application Form with Re. 1/- by M.O. to the Registrar.

ప్రకటన

కృష్ణాజిల్లా, బందరు ఆంధ్ర జాతీయ విద్యాపరిషత్తు తాలూకు పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు తాలూకా దోసపాడు గ్రామంలోని రీ సర్వే నెం: 8 లో య. 9-99 ల్లు పల్లముభూమిని 15-5-61 తేదీ సోమవారం సా॥ 3 గం॥లకు దోసపాడు గ్రామములో బహిరంగముగా వేలము వేయబడును. వివరములకు యీ దినపత్రికకు చేసిన వారికి వ్రాయవలెను.
తి. గు. వరదాచార్యులు, కన్వీనరు, సేల్సు కమిటీ, ఆంధ్రజాతీయకళాశాల, బందరు.

శ్రీ పెండరు నోటీసు

ప్రభుత్వపు పశువుల ఫారం,
బనవాసి,
ఆదోని తాలూకా, కర్నూలు జిల్లా.
పశువుల ఆహారం సప్లయి
1-4-61 నుండి 31-3-62 వరకు పశువుల ఆహారము సప్లయి చేయు నిమిత్తము సీలువేసిన కెండరు 24-5-61 తారీకు సా॥ 3 గం॥లవరకు, బనవాసి పశువుల ఫారం సూపరింటెండెంట్ గారిచే కోరబడుచున్నవి. మొత్తము షెడ్యూలులో ఏవో పదరకములు కెండరు ఫారముల సెట్టుకు రూ. 5-10 నగ॥పై పెట్టి, కర్నూలు జిల్లా, ఆదోని తాలూకా, బనవాసి ఫారం సూపరింటెండెంటునుండి పొందవచ్చును.
ఫారములు ఒకరివి మరికొకరికి బదలీ చేసుకొనకూడదు.
సూపరింటెండెంట్,
ప్రభుత్వ పశువుల ఫారం, బనవాసి.

పసరాలంలో తగ్గింపు ధరలు

అ
మ్మ
వ
ము
ఒక నెల
మా త్ర మే
... పతకములు, ఇంటింటి ఉపయోగాలు, తిరుగుబాటు, ప్రతి దిక్కు కీ ఇవ్వబడినవి, ఆధునిక కుడుపు మేజా గడియారం. కేవలం రేటులు మార్చ క్యాలెండరుకూడా ఉచితం. పైన 5"×4" రు. 22/- మాత్రమే పోస్టేజి రు. 2/- అదనము.
VIJAYA RAJAN WATCH Co.,
P B No 3068, BOMBAY-3.

మీరు చదవాలి
జీవితరహస్యాలు:- మీ దాంపత్యసుఖానికి అనేక కామసూత్రాలు:- రూ. 3-50
యువతి - స్త్రీలను గురించి అనేక. కుతూహల విషయాలు రూ. 3-50.
సంతానము - గర్భనిరోధానికి 60 సవినయలభ్య మార్గాలు. రూ. 3-50.
జోష్టుబర్చు విధం. త్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి పి పోస్టు ద్వారా మీయింటికి పంపబడును.
దేవరాజులు అండ్ కంపెనీ, మద్రాసు-1.

ప్రాథమిక, సాంస్కృతిక, సారస్వత పోటీ రచనలు
27 బహుమతులు | ఒకటి రు 1000
పైన తెలిపిన పోటీ 1 టికి రు. 1000 బహుమతి గల 27 బహుమతులు పొందుటకై, యేర్పాటుచేసిన మూడవ పోటీలో ప్రవేశించుటకు, భారత రచయితలు, ప్రకాశకులనుండి ప్రవేశ దరఖాస్తులు కోరబడుచున్నవి. పోటీలకు పంపే గ్రంథములు వ్రాత ప్రతులు గాను/పుస్తకములు గాను యీ క్రింద తెలిపిన సబ్జెక్టులకు సంబంధించి, కొత్తగా విద్య నేర్చిన యువకులకు, కమ్యూనిటీ డెవలప్ మెంటు కార్యక్రమములందు పనిచేయు పారిశ్రామికులకు ఉత్సాహం కలిగించునదిగా వుంటూ, 1959 జనవరి 1 వ తేదీ తరువాత ప్రకటింప బడినవిగా వుండవలెను.
విషయములు
* భారత సాంఘిక సంస్కర్తలు * భారత మహనీయులు రెండు (సంపుటములలో — ఒక్కొక్క సంపుటమునకు వేరువేరుగా బహుమతులు) * భారత నారీమణులు * భారత ఉత్సవములు * భారత జాతీయోద్యమ నాయకులు * మన పొరుగువారు * భారత మతములు * నక్షత్రములు, గ్రహములు * భారత జానపద కథలు * భారత శాస్త్రజ్ఞులు * భారత రచయితలు * పిల్లల ఆటలు * భారత సాంస్కృత సాంప్రదాయము * భారత చరిత్రలోని వీరులు * మన మహాపురాణములు * భారత దేశములోని యాత్రాస్థలములు * మన అనాది జాతి ప్రజలు * మన జాతీయగీతము * సామాన్య వ్యాధులకు తగిన నివారణ * భారతదేశ హస్త నిర్మిత వస్తువులు * భారత దేశ నదులు * మన జాతీయవనాల గాథ * ఇండియాలోని ప్రధాన నగరములు * భారత గ్రామీణ నృత్యము * టాగూరుకవిజీవితకథ * మోతీలాల్ నెహ్రూజీవితకథ.
భాష: వ్రాతప్రతులు/పుస్తకములు భారతదేశ భాషలలో దేనిలో నైనా వుండవచ్చును.
పరిమాణం: వ్రాతప్రతియైన 80 పేజీలు పుస్తకము.వీనిలో తగినన్ని చిత్రములు వుండవలెను.
కాపీరైటు: బహుమతి పొందిన పుస్తకములుయొక్క కాపీరైటు ఇండియా గవర్నమెంటుకు సంపూర్ణ హక్కులతో ఎట్టి పరిమితులులేక ఇవ్వవలెను. కాపీరైటునకు ఉభయుల అంగీకారంపై తగినపెంపు తము యివ్వబడును.
ప్రవేశరుసుము: ఒక్కొక్క ప్రవేశమునకు రు 3/- (గ్రంథకర్త పంపినచో); రు 5/- (ప్రకాశకులు పంపినచో) చెల్లించవలెను.
ఎంట్రీలు అందుకొనుటకు ఆఖరు తేదీ: 1961 సెప్టెంబరు 15 వ తేదీ
ఇతర వివరములు, నిబంధనలు, సలహాలు దరఖాస్తుచేసి పొందవచ్చును.
స్పెషల్ ఆఫీసరు (లిటరేచర్)
ఎస్ డబ్ల్యు సెక్షన్, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, న్యూఢిల్లీ.
ఇ.ఎ 60/289

క్రీడారంగం

ఆఫ్ఘన్ టెన్నిస్ ఆటగాళ్ళ ఓటమి

మద్రాసుపోటీల ఫలితాలు

మద్రాసు, మే 1: భారత విద్యాశాఖ ఆహ్వానంపై యిక్కడకు వచ్చిన ఆఫ్ఘన్ టెన్నిస్ ఆటగాళ్ళకు, స్థానిక ఆటగాళ్ళకు నిన్న జింఖానా క్లబ్ కోర్టులలో పోటీలు జరుగగా స్థానికులు నాలుగు మ్యాచీలలోను గెలుపొందారు.

విజేత ఆటగాళ్ళలో చక్కటి కరీరని కొట్టాడం కలపాజి 'సీట్ గా'ఆడి, దూరపు బంతులనుకూడాతీసి ప్రేక్షకుల మెప్పుపొందారు.

ఫలితాలు దిగువ తెల్పబడినవి: (మొదట పేర్కొన్నవారు గెలుపొందినట్లు).

వి. కె. పార్థసారథి: మహమ్మద్ ఉమర్ సిరాజ్ 6-2, 6-1 గేములు.

ఎస్. శ్రీనివాసన్: నిజాముద్దీన్ మహమ్మద్ పాజి 6-3, 6-3.

కె. ఎస్. నరసింహన్, ఆర్. కె. రావు; హమీదుల్లా, సిరాజ్ 6-1, 6-4.

ఎమ్. ఎస్. అప్పారావు, బి. ఎస్. భద్రాద్రి: పాజి, ఎటి మాడి 6-7, 7-5, 6-4.

జపాన్ టెన్నిస్ వైఖరి మార్పు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: తూర్పు మండలం జేనిస్ కప్ టెన్నిస్ పైనలులో భారత్‌తో పోటీచేసే నిమిత్తం జపాన్‌జట్టు నిన్న ఇక్కడకు వచ్చింది.

వారినాయకుడు శ్రీ బరూటా విలేకరులతో ముచ్చటిస్తూ నిరుడు ఫిలిప్పీన్స్ భారత్‌ను ఓడించిందని, ఈయేడు ఫిలిప్పీన్స్‌ను జపాన్ ఓడించిందని, అందుచేత ఇప్పుడు జపాన్, భారత్ లపోటీలో ఉభయులకూ సమాన విజయావకాశాలు కలవని అన్నారు.

ఈయన ఈమధ్యనే జపాన్‌కు విజయావకాశం కలదని ప్రకటించిన సంగతి పత్రికా పాఠకులకు విదితమే.

17 వ గేములో తాల్ గెలుపు

మాస్కో, ఏప్రిల్ 29: ప్రపంచ చదరంగ ఛాంపియన్‌షిప్ పోటీలలో నేడు 17 వ గేములో ప్రస్తుత ఛాంపియన్ శ్రీ మిఖైల్ తాల్ మాజీ ఛాంపియన్ శ్రీ మిఖైల్ బొట్వినిక్‌ను ఓడించారు.

ఇప్పటికి బొట్వినిక్ ఎనిమిది మ్యాచీలు, తాల్ నాలుగు మ్యాచీలు గెలుచుకొని వున్నారు. ఐదు "డ్రా" అయినవి.

శ్రీ బొట్వినిక్‌కు మరి రెండు పాయింట్లుకన్న ఛాంపియన్‌షిప్ కాపాడుకోవటానికి సరిపోవు.

ఏ. పి. రంగా యుగోస్లావ్ పర్యటన

విజయవాడ, ఏప్రిల్ 30: తొలి 25, 26, 27 తేదీలలో విజయవాడలో జరుగబోయే యువజన కాంగ్రెసు మహాసభలలో 27 వ తేదీ రాత్రి డా॥ ఏ. పి. రంగా, బృందము బారికేడ్ యోగ, వ్యాయామ, మ్యూజిక్ ప్రదర్శనలు జరుపబడును. ఆ సందర్భమున యోగశిక్షణ చేసే డా॥ రంగా (పటమటలంక-ప్రకృతి ఆశ్రమము)గారు హృదయ, జాడీగను, నములను అపగా, శ్రీయంతులు డా॥ కె. ఎస్. స్వామి (మద్రాసు), స్థానిక ఆర్కాడీ, మద్యనిషేధశాఖా మాత్యులు పరీక్షించి, రెండంటి గమనలు నిరోధింపబడినవని ప్రకటించారు. బారికి ప్రేక్షక సమూహము మిన్నుముట్టునట్లు హర్షధ్వానాలు పల్లడించారు. జులై 10 నుంచి యుగోస్లావియాలో జరుగనున్న సువర్ణాభర సాంస్కృతిక ప్రదర్శనాలలో పాల్గొనుటకు డా॥ రంగా గారిని భారత ప్రతినిధిగా పంపుటకు ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు సంఘమువారు ఎన్నుకున్నారు.

కరాచి, ఏప్రిల్ 30: పాకిస్తాన్ అంతర్జాతీయ విమానసంస్థ-దూరప్రాచ్య విమాన సర్వీసును ప్రవేశపెట్టుటకు, జపాన్ విమానసంస్థ - పాకిస్తాన్‌నుండా ఖండాతర విమాన సర్వీసును ప్రవేశపెట్టుటకు ఉభయదేశాలమధ్య ఒప్పందం కుదిరింది.

మద్రాసు వార్తలు

మద్రాసు రిపోర్టర్ల గిల్డు సమావేశం

మద్రాసు, మే 1: నిన్న సాయంత్రము జరిగిన వార్షిక సమావేశములో మద్రాసు రిపోర్టర్ల సమాజము హిందూ పత్రిక ప్రచురణ కర్త శ్రీ శ్రీనివాసన్ పార్థసారథి మృతికి, శ్రీ కోటంరాజు రామారావు మృతికి సంతాపము తెలుపుతూ తీర్మానంచేశారు. సమావేశానికి శ్రీ ఆర్. నరసింహం అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ ఎస్. రామనాథన్ సమర్పించిన నివేదికను ఆమోదించిన తరువాత ఈ క్రిందివారిని నూతన కార్యనిర్వాహకులుగా ఎన్నుకున్నారు.

శ్రీ ఆర్. వి. సాయి - కార్యదర్శి, యస్. ఎస్. పార్థసారథి - సంయుక్త కార్యదర్శి; శ్రీకృష్ణస్వామి - కోశాధికారి. అధ్యక్షుల మండలికి, 'న్యూస్ మన్' పత్రిక సంపాదకీయ మండలికి సభ్యులను ఎన్నుకున్నారు.

ఇటీవల ఒక సమావేశములో రిపోర్టరు శ్రీయం. సమ్మువాయంపై జరిగిన అత్యాచారమును తీవ్రంగా నిరసించి విలేఖరులకు అవసరమైన రక్షణ సమకూర్చవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానము చేశారు.

యాత్రల విలువ

మద్రాసు, ఏప్రిల్ 30: దక్షిణ భారత జాతీయ సంఘం యాజమాన్యమున శనివారంనాడు శ్రీనివాస శాస్త్రి హాల్లో జరిగిన సమావేశములో బహుముఖ్య సాధనకు యాత్రలు విలువగురించి శ్రీ టి. కె. స్వామినాథన్ వివరించారు. సమావేశానికి శ్రీ యస్. వంకట్రామ అయ్యర్ అధ్యక్షులవహించారు.

లండన్‌లో అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శన

మెటిల్‌స్కాట్ సహా 646 మంది అరెస్టు

లండన్, ఏప్రిల్ 29: 646 మంది అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శకులను పోలీసులు నేడిక్కడ అరెస్టుచేశారు.

4 వేలమంది ట్రాఫాల్గర్ స్క్వేర్‌నుండి పార్లమెంట్ స్క్వేర్‌కు నిరసన ప్రదర్శన జరుపడానికి ఊరేగింపుగా బయలుదేరడాన్ని "సబ్‌మెరైన్" దగ్గర పోలీసులు అటకాయించారు. వెంటనే ప్రదర్శకులందరూ శోడ్లపై కూర్చున్నారు.

మేజర్ బ్రాండ్ ప్రదర్శకుల నాయకుడు రేవరెండ్ మైకేల్ స్కాట్‌ను అరెస్టు చేశారు. తరువాత ఒక గంటలోపలే 880 మంది అరెస్టయారు.

అన్యవస్త్రలగా వున్నందున 88 ఏండ్ల అర్ల్ రస్సెల్ నేటి ప్రదర్శనకు హాజరుకాలేదు.



జనాభాఉద్యోగులకు పతకాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: స్వాతంత్ర్యోత్సవ దినమునాడు 16 వేలమంది బలగణన ఉద్యోగులకు దీక్షగా, ప్రతిభావంతముగా విధులను నిర్వహించినందుకు పతకములను బహూకరించనున్నారు.

ప్రభుత్వ ప్రకటనద్వారా 5 వేల రజతపతకములను, 11 వేల కాంస్యపతకములను1961 జనాభా లెక్కలసేకరణలో పనిచేసిన లక్షమందినుంచి ఎన్నికఅయ్యే వారికి బహూకరించగలరని తెలుస్తోంది.

పతకముపొందిన ప్రతివారికి రాష్ట్రపతిపేరట రిజిస్ట్రారు జనరలు సంతకముతో ఒక ప్రశంసాపత్రమునుగూడా ఇస్తారు.

స్త్రీలకు ప్రత్యేక పాలిటెక్నిక్ కేంద్రాలు

భారతప్రభుత్వ నిర్ణయం

పరిశ్రమల్లో కార్మికులకు భాగస్వామ్యం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చర్యలు

(ఆంధ్రపత్రికా ప్రతినిధి)

హైదరాబాద్, మే 1: పరిశ్రమల యాజమాన్యములో కార్మికుల భాగస్వామ్యంగూర్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చర్య తీసుకోదలచారు.

ఇంతవరకు ఈ పథకమును పరిశీలించి సులహాలు యివ్వటానికి కంపెనీ, బి. యల్. టి. డి. మాత్రము అమలు జరిపాయి.

ఈవిషయమై చర్చించేనిమిత్తం త్వరలోనే వివిధశాఖాధిపతులు భారీ పరిశ్రమలతాలూకు యజమానుల సమావేశమును జరుపనున్నట్లు కార్మికమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి చెప్పారు. ప్రభుత్వ రంగంలోకూడా ఈపథకము అమలుకు ప్రభుత్వం ప్రయత్నించగలదని అన్నారు.

కలకత్తా, ఏప్రిల్ 30: త్రిదీయ ప్రణాళికా కాలంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో, స్త్రీ విద్యార్థులకు ప్రత్యేకంగా కొన్ని పాలిటెక్నిక్ విద్యాలయాలు నెలకొల్పటానికి భారతి ప్రభుత్వం నిశ్చయించిందని, కేంద్ర శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి, ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ నేడు వెల్లడిచేశారు.

ప్రొఫెసర్ కబీర్, కలకత్తాకు 80 మైళ్ళ దూరంలో వున్న 24 పరగణాల తాలూకాలోని దేవాలయ గ్రామంలో జగదీశ్ చంద్రబోసు పాలిటెక్నిక్ విద్యాలయానికి శంఖుస్థాపన కావించారు. అత్యధిక సహనం కావలిసిన కొన్ని విషయాల్లో, టెలిఫోను, ఎలక్ట్రానిక్ మొదలైనవాటికి సంబంధించిన పరికరాలు వుత్పత్తి చేయటంలో స్త్రీ విద్యార్థులు బాగా రాణిస్తున్నారు. మగవారిలాగే, మనువలు కూడా ఇంజనీరింగ్ విద్యాభ్యాసానికి కుతూహలం చూపుతున్నారు. వారికి తగిన అవకాశం యివ్వాల్సి వుందని ప్రొఫెసర్ కబీర్ తెల్పారు.

ప్రస్తుత విద్యాలయం నిర్మింపబడే ప్రాంతం ఇదివరలో ప్రసిద్ధికెక్కిన నాకౌశ్రియంగా వుండేది. విదేశీ పరకులను అత్యధికంగా ఆకర్షించగలిగేంతే జాణ్యవంతమైన పరకు భారతదేశం వుత్పత్తిచేసేదని ఈ విషయం స్పష్టం చేస్తున్నది. కాని కాలక్రమేణా, ప్రజలు, వున్నత సాంకేతిక నైపుణ్యం కావల్సిన పరకులను వుత్పత్తి చేయగల శక్తి సామర్థ్యాలను కోల్పోయారు. సాంకేతిక, శాస్త్ర నైపుణ్యంలో భారతదేశం, విదేశాలతో పోటీచేయగలిగేందుకు, స్వేచ్ఛా భారతం నేడు యువకులకు వివిధ శాఖల్లో శిక్షణ యిస్తున్నదని వారు చెప్పారు.

పశ్చిమ బెంగాల్ పశుసంరక్షణ మంత్రి, డా. ఆర్. అహ్మద్, ఈ విద్యాలయ నిర్మాణానికి రు 84 లక్షలు ఖర్చు అవుతుందని, రాష్ట్రంలో నెలకొల్పబడ్డ పాలిటెక్నిక్ విద్యాలయాల్లో ఇది 19 వదని తెల్పారు. ఈ విద్యాలయం గ్రామీణ ప్రాంతంలో నిర్మింపబడటం నిరక్షరాస్యత లేని ప్రత్యేకత అనివారు పేర్కొన్నారు.

మోతీలాల్ నెహ్రూ స్వార్థరహిత దేశసేవ

శతజయంతి ఉత్సవసభలో జోహార్లు

హైదరాబాద్, ఏప్రిల్ 30: దేశ స్వాతంత్ర్య పోరాటంలో స్వర్గీయ మోతీలాల్ నెహ్రూ నిస్వార్థసేవను నేడు ఇక్కడ జరిగిన బహిరంగసభలో స్మరించారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో మోతీలాల్ నెహ్రూ శతజయంత్యుత్సవముల ప్రారంభసూచకముగా ఏర్పాటు అయిన ఈ సమావేశమునకు గవర్నరు భీమసేన్ సచార్ అధ్యక్షత వహించారు. ఉత్తర ప్రదేశ్ గవర్నరు డాక్టరు బూర్గులరామకృష్ణారావు, ఉపముఖ్యమంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి, మేయరు శ్రీ చేద్ ప్రకాశ్ రుసాల్ మాట్లాడారు.

గవర్నరు ఇలా చెప్పారు: "మోతీలాల్‌లాంటి జాతీయనాయకుల జీవితాల నుండి నేర్చుకొని అనుసరించవలసిందిగా వుంది. అయన ప్రజల కోసము సర్వస్వము త్యాగము చేశారు.

జేలులో ఇటీవల మరణత్వము, ముక్తాతత్వము ఎక్కువ అయింది. దీనిని నిరోధించాలి. బహుమత్యము, పరస్పరం ప్రేమ ఆదరణవుండి జీవించు స్వాతంత్ర్యానికి ఆధ్యము కాదు.

ఎల్లాంటి ఉద్యమములో మోతీలాల్ జాతీయ పోరాటంలో మూసిందే గమనిస్తే ఆశ్చర్యముగా వుంటుంది. మహానాయకులు ఏలిత్యము కోసము కృషిచేసి చనిపోయారో ఆలత్యము సాధనకు పాటుపడి సఫలులే ఇల్లాంటి వుత్పత్తాలు సార్థక మవుతాయి." అన్నారు.

డాక్టరు వి. రామకృష్ణారావు జేలు పరిస్థితులను సమీక్షించి స్వాతంత్ర్యము విలువను ప్రజలు గుర్తించటం అవసరమనీ, జాతి సౌభాగ్యము కోసము కృషి చేయాలని అన్నారు.

స్వర్గీయ మోతీలాల్ జీవితము ఆదర్శ ప్రాయమైనదని ఉపముఖ్యమంత్రి చెప్పారు.

త్రివిధార్ ఆక్టర్ అలీఖాన్ స్వాగతం చెప్పారు. ఉపరాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ పంపిన సందేశమును 'సీయాసత్' పత్రికా సంపాదకుడు శ్రీ అలీద్ అలీఖాన్ చదివారు.

మోతీలాల్ జీవితము భారి సేవ సూర్యి వ్యాసాలు బ్రాసిన శ్రీ అర్థార్ హుస్సేన్, పండిట్ పరేంద్రజీలకు చెరో వందరూపాయలను గవర్నరు బహుమతి ఇచ్చారు.

బహిరంగసభ అయిన తరువాత జ్ఞాపకార్థ కార్యక్రమం జరిగింది. సభకు వచ్చిన వారిలో ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, కేంద్ర ఉపమంత్రి శ్రీ అహమ్మద్ మొహియుద్దీన్, శ్రీ పన్నాలాల్ పిట్టి వున్నారు.

కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30ఎ పలె 9-15సంగీత నాటక గీతాలు 9-30 ఎ పలె 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ
(857.1 మీటర్లు)
ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని: 7-15 కర్ణాటక గాత్ర సంగీతం, 7-45 సంగీత శిక్షణ, 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ.
మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 మహిళా సమాజం(హైదరాబాద్ నుండి రిలే) 1-30 మేక్ యూ స్వీన్ క్లారినెట్.
సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15. గ్రామస్థుల కార్యక్రమము ప్రసంగం 7-10 గ్రామస్థుల కార్యక్రమము 7-30 రేడియో వార్తావాహిని (హైదరాబాద్ నుండి రిలే) 7-40 లలితసంగీతం ఆర్. బాలసరస్వతీదేవి8-00వరలక్ష్మి నాటిక(మద్రాస్ నుండి రిలే) 8-30 ఎ. ఐ. ఆర్. వాద్య బృందము 8-45 పన్నిహిత సంగీతం సంప్రదాయాలు 9.15 లలిత సంగీతం టి. పూర్ణచంద్రరావు 9-50 మేక్ యూ స్వీన్ క్లారినెట్ 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)
(416.7 మీటర్లు)
ఉ॥ 6.55 మంగళగానం 7 తుదిప్పాడల్ కళ్ 7-10 నేటి కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 తి. వా. 7-30 మదురై మణిఅయ్యర్ 8 మధురగీతం. మ॥ 1-00 పెణులగం: (తిరుచ్చినుండి రిలే) 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2 తి. వా.
సా॥ 5-30 జానకీవాధన్ వీణ 6-05 (ఫ్రెంచీయ కెయిదిగళ్ 6-15 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రిలే) 7-15 తి. వా. 7-30 శ్రీ విశ్వ అరంగం ప్రశ్నోత్తర కార్యక్రమం (తమిళం) 7-45 వాటిక (తిరుచ్చినుండి రిలే) 8 ఎస్. శంకరన్, ఎస్. విశ్వనాథన్ 8-30 డి. విమల 9 వి. సోమసుందరం 9-30 ఇళైకోలం 9-45 కాగెకురిచి అరుణాచలం: నాదస్వరం 10-30 ప్రసారసమాప్తి.

మద్రాసు (బి)
(211.3 మీటర్లు)
ఉ॥ 6-55 (ఎ) పలె 7-15 వాద్య గోష్ఠి 7-30 (ఎ) పలె.
మ॥ 12-00 కా. కార్యక్రమం (తమిళం) 1-00 కదంబం 1-40 గీత మంజరి 2-00 మధురగీతం.
సా॥ 5 30 పాశ్చాత్య సంగీతం 5-50 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం) 6-05 (ఎ) పలె 6-15 కా. వివరణ (తమిళం) 6-20 కదంబం 7-15 బృందగానం 7-30 రాగ పరిక్షణం: కళ్యాణి 7-45 ఆసియా పరిశీలన—ప్రాచ్యపశ్చిమముల మధ్య ఆసియా ప్రసంగం 8-00 పిరలక్ష్మి: చారిత్రక నాటిక 8 30 (ఎ) పలె 9-25 వాద్య సంగీతం 9-50 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

ఆకాశవాణి

[తెలుగులో - వార్తలు ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు - ఉ॥ 8 మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

బుధవారం, మే 3:

హైదరాబాద్ (ఎ)
(405.4 మీటర్లు)
ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని: 7-15 కర్ణాటక గాత్ర సంగీతం, 7-45 సంగీత శిక్షణ, 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ.
మ॥ 12-30 కా. కార్యక్రమం (విజయవాడనుండి రిలే), 1-00 మహిళా సమాజం: 1-30 ఎస్. బి. దేశ్‌పాండే: ఖయాల్, 2-00 హిరాబాయ్ బరోడేకర్, 2-10 ఉ. వా. 2-20 బి పలె.
సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కదంబ కార్యక్రమం (ఉర్దూ), 7-15 శేషదాస్ కా పైథవ్: హిందీ ప్రసంగం, 7-30 రేడియో వార్తావాహిని 7-40 విరామ సంగీతం, 7-55 విరామ సంగీతం, 8-00 నాటిక: (మద్రాస్ నుండి రిలే). 8-30 ఎస్. బి. దేశ్‌పాండే: ఖయాల్ కామాన్, భజన్, 9-15 ఉ. వా. 9-30 (ఢిల్లీ నుండి రిలే), 9-50 జానపద గేయాలు. 10-00 ఎస్. బి. దేశ్‌పాండే: ఖయాల్ మియాన్ సుల్తాన్, 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)
(49.02 మీటర్లు)
ఉ॥ 6-30 ఎపలె.
(30.86 మీటర్లు)
మ॥ 12-30 ఎపలె 2-00 కర్ణాటక గాత్ర సంగీతం
(60.12 మీటర్లు)
సా॥ 6-00 ఎపలె 6-15 గ్రామస్థుల

పత్రికా రచయితల కార్యాలయంలో చోరీ

హైదరాబాద్, మే 1: ఆంధ్రప్రదేశ్ పత్రికారచయితల కార్యాలయంలో శనివారం దొంగలుపడి రికార్డర్ టేపురికార్డరు, జనతా సైంటిఫిక్ గోజగడియారం, కొత్తివాసీ, రెండు గోడజెడ్ తాళాలను ఎత్తుకొనిపోయారు.

శనివారం సాయంత్రం 6 గంటలకు మామూలుగా ఆఫీసు తాళము వేసి వెళ్ళినట్లు మర్నాడు మధ్యాహ్నం వచ్చేసరికి తలుపులు తెరచివున్నట్లు తెలుస్తోంది. యూనియన్ కార్యదర్శి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కొత్తపల్లిలో పాఠశాల పంచాయతీ భవనం

తుమ్మల దంపతుల భూరి విరాళం: ఆసుపత్రికి వాగ్దానం

బందరు, ఏప్రిల్ 28: దివిసీలాలూకా కొత్తపల్లి గ్రామంలో ప్రభుత్వంనుంచి ఎలాంటి సహాయంలేకుండా శ్రీ తుమ్మల గోపాలకృష్ణయ్య, వారిసతీమణి బసవపూర్ణమ్మ లక్షరూపాయలకన్నా మించి ఖర్చుచేసి నిర్మించిన ప్రాథమిక పాఠశాల, పంచాయతీ కార్యాలయం గ్రంథాలయ భవనాలకు కృష్ణాజిల్లా పరిషత్తు అధ్యక్షులు, శాసనసభ్యులు రాజా శ్రీ యార్లగడ్డ వేంకటరావు ప్రసాద్ ఈరోజు ప్రారంభోత్సవం జరిపారు.

పాఠశాలకు తుమ్మల గోపాలుడు స్మారక జిల్లాపరిషత్ ప్రాథమిక పాఠశాలఅని నామకరణం చేశారు. గ్రంథాలయ భవనాన్ని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణం ప్రారంభించారు.

శ్రీ తుమ్మల గోపాలకృష్ణయ్య దంపతులు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర నిర్మాణం నిమిత్తం పదివేల రూపాయల రొక్కం, రెండు ఎకరాల భూమినికూడా ఇస్తామని వాగ్దానం చేశారు. ఈ దంపతులు ఈ గ్రామంలో ఇదివరలో స్వంతధనంతో హరిజన వసతి గృహాలు కూడా ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంలో జరిగినసభకు శ్రీ శివరామప్రసాద్ అధ్యక్షత వహించారు. పరిషత్తు సభ్యులు శ్రీ నుండవ వెంకటేశ్వరరావు జాతీయ పతాకను ప్రతిష్ఠించారు. కొత్తపల్లి పంచాయతీ వారు పెద్దలకు స్వాగతపత్రాలు సమర్పించారు. శ్రీ శివరామప్రసాద్, శ్రీ పాతూరి నాగభూషణం, శాసనసభ్యుడు శ్రీ ముళ్ళపూడి రాజేశ్వరరావు ప్రసంగిస్తూ తుమ్మల దంపతుల దాతృత్వాన్ని ప్రశంసించారు. వీరిదానము కృష్ణాజిల్లా చరిత్రలో చిరస్మరణీయమన్నారు.

ఈ సందర్భంలో రెండు వేలమంది పేదలకు అన్నదానం జరిగింది.

శ్రీ శివరామప్రసాద్ యద్దనపూడి గ్రామంలో రోడ్డువంతెనకు ప్రారంభోత్సవంచేసి, ప్రాథమిక పాఠశాల భవనానికి శంఖుస్థాపన చేశారు.

పత్రికా రచయితల కార్యాలయంలో చోరీ

హైదరాబాద్, మే 1: ఆంధ్రప్రదేశ్ పత్రికారచయితల కార్యాలయంలో శనివారం దొంగలుపడి రికార్డర్ టేపురికార్డరు, జనతా సైంటిఫిక్ గోజగడియారం, కొత్తివాసీ, రెండు గోడజెడ్ తాళాలను ఎత్తుకొనిపోయారు.

శనివారం సాయంత్రం 6 గంటలకు మామూలుగా ఆఫీసు తాళము వేసి వెళ్ళినట్లు మర్నాడు మధ్యాహ్నం వచ్చేసరికి తలుపులు తెరచివున్నట్లు తెలుస్తోంది. యూనియన్ కార్యదర్శి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

జిల్లా పరిశీలకుల ఎన్నికకు బీహార్ కాంగ్రెసు సమావేశం

తిరిగి ఏర్పాటుకు కాంగ్రెస్ అధ్యక్షుని ఆదేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: వచ్చే సాధారణ ఎన్నికల్లో పోటీచేసే కాంగ్రెసు అభ్యర్థుల జాబితాను పరిశీలించే 'జిల్లా పరిశీలకు'ల నియామక సమస్యను పునః పరిశీలించడానికి — ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికసంఘంను తిరిగి సమావేశ పరచవలసిందిగా కాంగ్రెసు అధ్యక్షుడు బీహార్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ ఖయ్యూమ్ అన్సారీని కోరారు.

జిల్లా పరిశీలకుల నియామక విషయమై చర్చించడానికి గతవారం ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికసంఘం సమావేశమయి వుండినది. పరిశీలకుల నియామక విషయంలో విభేదాలువచ్చి ముఖ్యమంత్రి శ్రీ బినోదానంద ఝా, మరి పలువురు సభ్యులు సమావేశంనుండి నిష్క్రమించారు.

బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు (కార్యదర్శి - కమల్ నాథ్ తివారీ) కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు శ్రీ సాదిక్ అలీ, శ్రీ రాజగోపాలన్ గార్లతో నేటి రాత్రి యిక్కడ సమావేశమై సంప్రతించారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్

కాంగ్రెస్‌లక్ష్యాలు అర్థంకాకపోతే స్వతంత్రపార్టీలో చేరండి

అంతఃకలహాలు వర్గాలే సంస్థను బలహీనపరుస్తున్నాయని నెహ్రూ హెచ్చరిక

ఒరిస్సాకు ఆంధ్ర కాంగ్రెస్ కార్యకర్తలు

మే 10 న 100 మంది ప్రయాణం

పి.వి.జి. రాజు, పెమ్మరాజు వెంకట్రావుల నాయకత్వం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 27 :— ఒరిస్సా రాష్ట్రములో రానున్న మధ్యంతరపు ఎన్నికలలో ఆ రాష్ట్ర కాంగ్రెస్ తరఫున ప్రచార ఉద్యమములో పాల్గొనుటకు మన రాష్ట్రములోని విశాఖ, శ్రీకాకుళం జిల్లాలనుండి 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు మే 10 న తేదీన వెళ్లుతున్నారు.

ఈ కార్యకర్తలు రీ నియోజక వర్గాలలో-పర్లాకిమిడి, జూరా, కోరాపుట్, జయపూర్, బి[illegible]-కేంద్రీకరించి, కాంగ్రెసు అభ్యర్థు[illegible]ం కోసం కృషి చేస్తారు.

ఒరిస్సా కాంగ్రెసువారు తమకు మరి మూడు నియోజకవర్గాలలో-అంటే బర్హంపూర్, బ్రహ్మపూర్, చీకటి నియోజక వర్గాలలో సహాయపడవలసిందిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘం వారిని అభ్యర్థించారు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి, ఉత్కళ్ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బి. పట్నాయక్‌తో సహా యిటీవల హైదరాబాద్‌కు వచ్చినప్పుడు, ఒరిస్సా ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకు ఆంధ్రనుండి యిబ్బందుల సహాయ సాధన సంపత్తి విషయమై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మల్లిపూడి పల్లంరాజుగారితో చర్చించిన విషయము విదితమే. ఈ చర్చల ఫలితముగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు, ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకటరావుగార్లు ఆంధ్ర నుండి ఒరిస్సా ఎన్నికలలో పాల్గొనబోయే 100 మంది కార్యకర్తలకు నాయకత్వం వహించి ఎన్నికల ఉద్యమాన్ని నిర్వహించవలెనని నిర్ణయించబడినది.

ఈ ఇరువురు ఆంధ్రకాంగ్రెస్ నాయకులు ఈ నెల 30 వ తేదీనుండి మే 3 తేదీదాకా కోరాపుట్ నియోజకవర్గంలోను, మే 4 నుండి 6 వరకు బర్హంపూర్ నియోజకవర్గాలలోను, పర్యటించుతారు.

ప్రదేశ్ కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకటరావు 'ఆంధ్రపత్రికప్రతినిధి'తో మాట్లాడుతూ రీ నియోజకవర్గాలలోను తాము నిర్వహించనున్న కాంగ్రెసు ఎన్నికల వుద్యమానికి అయ్యే ఖర్చు శ్రీకాకుళం, విశాఖజిల్లాలనుండి సేకరించిన విరాళాలతో చేయదలచుకున్నట్లు కూడా చెప్పారు.

100 మంది కార్యకర్తలు మే 10 వ తేదీ నాటికి ఉత్కళరాష్ట్రములోని పై రీ నియోజకవర్గాలకు చేరుకుంటారు. ఉత్కళరాష్ట్ర కాంగ్రెసు నాయకులు యిచ్చిన సూచనలననుసరించి వీరంతా తమకు నిర్దేశించిన ప్రాంతములలో పని చేస్తారు.

ఛత్రాపూర్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న వ్యక్తి తెలుగువాడే నని శ్రీ పెమ్మరాజు వెంకటరావు వెల్లడించారు. తాము కేంద్రీకరించి పని చేయదలచుకున్న రీ నియోజకవర్గాలు శ్రీకాకుళంజిల్లా పరిధ్దున వున్నవని నాటిలో తెలుగువారి బహుభాగ గణనీయమైన సంఖ్యలో వున్నదని శ్రీ వెంకట్రావు అన్నారు.

ఒరిస్సా ఎన్నికల్లో కాంగ్రెసు అభ్యర్థులకు ఘనవిజయం లభిస్తుందనే తమ విశ్వాసమని కూడా ఆయన అన్నారు.

లక్నో, ఏప్రిల్ 30: కాంగ్రెస్ సంస్థ సాంఘిక రాజకీయ లక్ష్యాలను గురించి మానసికంగా గందరగోళం చెందుతున్న వారు పార్టీనుండి నిష్క్రమించి స్వతంత్రపార్టీలో చేరితే సంతోషించగలమని శ్రీ నెహ్రూ నేడు అన్నారు.

విశాలదృక్పథంలేని పార్టి దేశం ఎదుర్కొంటున్న సమస్యలన్నిటినీ పరిష్కరించజాలదని అంటూ ప్రధాని నెహ్రూ నేడు కాంగ్రెస్ సంస్థలోని వర్గతత్వాన్ని తీవ్రంగా నిరసించారు.

కాంగ్రెస్‌లోని వర్గాలు, అంతఃకలహాలు సంస్థను బలహీనపరుస్తున్నాయని శ్రీ నెహ్రూ ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశంలో అన్నారు.

తమకు ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ సంఘంలోని కొద్దిమంది వారి వర్గాలు మాత్రమే తెలిసినందున ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుపదవికి శ్రీ ఎ. పి. జైన్ పేరునుసూచించామని శ్రీ నెహ్రూ కార్యవర్గానికి తెలియచేశారు. అయితే శ్రీ జైన్‌ను ఎన్నుకోవటం బాగుంటుందనిమాత్రం తాను చెప్పగలనని ఆయన అన్నారు.

రహస్యంగా జరిగిన ఈ సమావేశానికి 18 మంది కార్యవర్గ సభ్యులేకాక 46 మంది ప్రత్యేక ఆహ్వానితులు హాజరయ్యారు.

నాగపూర్ కాంగ్రెస్ తీర్మానప్రకారం తాంగానే స్వతంత్రపార్టీ ఉద్భవించిందని అంటూ ప్రధానమంత్రి కాంగ్రెస్ ప్రగతి విధానాన్ని గురించి పెద్ద పెద్ద ధూస్వాములకుగల అనుమానభీతులే ఇందుకు కారణమని అన్నారు.

కాంగ్రెస్ సంస్థయొక్క సాంఘిక రాజకీయ లక్ష్యాల విషయంలో తికమక చెందుతున్నవారు కాంగ్రెస్‌ను వదలి స్వతంత్రపార్టీలో చేరితే సంతోషించగలమని శ్రీ నెహ్రూ అన్నారు.

ఇటీవల ఉప ఎన్నిక జరిగిన ఢిల్లీ పార్లమెంటరీ నియోజకవర్గంలో ప్రభుత్వోద్యోగులే 50 శాతానికి మించి ఉన్నారని అంటూ ప్రధాన మంత్రి వీరిలో అత్యధిక సంఖ్యాకులకు తమ ఎడల సానుభూతి ఉన్నదని జనసంఘ బహిరంగంగా చెప్పింది. అని అన్నారు. 'అలాంటి ప్రభుత్వోద్యోగులే ముస్లింలీగ్ తిరిగిలేచుటానికి కారణం. హిందూ తత్వ చిహ్నమే భారతీయ జనసంఘ్' అని నెహ్రూ అభిప్రాయపడ్డారు.

దేశంలోని కులమత తత్వాల సవాలను ఎదుర్కొనవలసిందిగా శ్రీ నెహ్రూ కాంగ్రెస్ కార్యకర్తలందరినీ అభ్యర్థించారు.

సోషలిజం విషయంలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధానమంత్రి 'మన ప్రణాళికలు ఆదాయాలలోనూ, హోదాలలోనూ సమానత్వాన్ని లక్ష్యించినవి. ప్రస్తుతానికి సోషలిజం అంటే అర్థం అదికాదు. దేశంలోని సంపత్తిని వృద్ధిచేయకుండానే సోషలిజాన్ని సాధించలేము. పారిశ్రామికీకరణం లేకుండా ఏ దేశమూ నిరుద్యోగ సమస్యలను పరిష్కరించలేకపోయింది' అని అన్నారు.

ధరలకు అండ ఇవ్వాలనే విధానాన్ని శ్రీ నెహ్రూ వ్యతిరేకించారు. అయితే వ్యవసాయదారులు బాధపడవలసిన పరిస్థితి లేదని ఆయన అన్నారు.

అధికార వికేంద్రీకరణను సమర్థిస్తూ ప్రధానమంత్రి 'బురాక్రసీ' నుండి అధికారాలను క్రమంగా పంచాయితీలకూ తదితర స్థానిక సంస్థలకూ బదిలీచేయాలని అన్నారు.

ప్రధానమంత్రి నెహ్రూ

అలహాబాద్, ఏప్రిల్ 30: ప్రధాని నెహ్రూ మే 4 వ తేదీన అలహాబాద్ వచ్చి ఒక రోజు గడుపుతారు.



చేటపాలెంలోని బండ్లదాపయ్య హిందూ హైస్కూలు నూతన భవనం: ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఏప్రిల్ 22 న ప్రారంభోత్సవం జరిపారు.



ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి

కాళీ కృష్ణాచార్యులుగారి నియామకం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మే 1: స్వర్గీయ శ్రీ కోపాదకృష్ణమూర్తిశాస్త్రిగారి స్థానంలో మహామహోపాధ్యాయ శ్రీ కాళీ కృష్ణాచార్యులుగారిని ఆస్థానకవిగా నియమించాలని నేడు సమావేశమైన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గము నిర్ణయించింది.

శ్రీ కృష్ణాచార్యులుగారు ఒక సంవత్సరంపాటు ఈ పదవిలో ఉంటారు. వార్షిక పారితోషికముగా వారికి రు. 1116 లు ప్రభుత్వం ఇస్తుంది.

ఆల్జీరియాలో చర్చి ప్రార్థనల బహిష్కరణ

డిగాల్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు దారులనుబలపరుస్తూ యూరోపియన్లచర్య

ఆల్జియర్స్, ఏప్రిల్ 30: అధ్యక్షుడు డిగాల్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి విఫలమైన మాజీ సైన్యాధికారులలో తమ ఏకీభావాన్ని సూచించుటకై ఐరోపియనులు నేడు చర్చి ప్రార్థనలను బహిష్కరించారు.

తిరుగుబాటునునడిపించించి కొద్దిమంది పెడ్రోస్ పట్టినవారు మాత్రమేనని ఆల్జియర్స్ ఆర్చిబిషప్ లియాన్‌దువాల్ తమ 'ప్రవచనం'లో అన్నారన్న వార్త వినగానే బహిష్కరణ ఆజ్ఞలు విరివిగా ప్రచారమయ్యాయి.

ఆర్చిబిషప్ నేడు ఆల్జియర్స్ కాథెడ్రల్‌లో తమ ప్రసంగం చదివినప్పుడు మామూలుగా వచ్చే మతాధికారులలో 3 వ వంతుమాత్రమే హాజరయ్యారు. ఇతరచర్చిలలో ఆర్చబిషప్ ప్రవచనాన్ని చదువటానికి కొందరు బిషప్‌లు నిరాకరించారు. మరికొందరు బిషప్‌లు తాము అంగీకరించని భాగాలను చదువటం మానివేశారు.

సెంట్ ఎలిజబెత్ చర్చిలో మతాధికారి వచనం చదివేటప్పుడు ప్రజలు తమ అసమ్మతిని తెలియచేస్తూ పెద్దగా దగ్గారు. కుర్చీలను మ్రోయించారు.

గత బుధవారంనుండి అల్జీరియాలో విప్లవవాదుల నణచి వేయటానికి ఇచ్చిన ఆదేశాలను శ్రీ డిగాల్ కు వివరించటానికి అల్జీరియా మంత్రి శ్రీ లూయీ జోక్రే నేడు పారిస్‌కు తిరిగి వెళ్ళారు.

తిరుగుబాటు దారులను నిర్బంధించటం కొనసాగించ వలసిందని ఆయన పోలీసులకు ఉత్తరువులు జారీ చేసి వెళ్ళారు.

మరో కొద్దిరోజులలో అరెస్టయిన పౌరులసంఖ్య 800 చేరగలదని తెలుస్తున్నది.

200 మంది సైనిక వైమానికాధికారులపై చర్య తీసుకొన్న సాయుధ దళాలమంత్రి ఎమెల్ట్రీ మెస్సామెర్, జాతీయ రక్షణ శాఖ ప్రధానాధికారి జనరల్ జీన్ ఒలియోలు కూడా తాము తీసుకున్న చర్యలు వివరించటానికి పారిస్ వెళ్ళారు.

అల్జీరియాలో ఫ్రాన్సు అనుసరిస్తున్న ఈ విధమైన ప్రక్షాళన కార్యక్రమం ఎంతకాలం ఫలితాన్ని ఇవ్వగలదా అని కొందరు అధికారులు ఇంకా అనుమానిస్తున్నారు. పరిపాలనలోని 140 మంది ఉద్యోగులను సగంజీతం ఇస్తూ తొలగించారు. ఇదే అనుమానానికి ముఖ్య కారణం.

ఈ ఉద్యోగుల స్థానంలోనియమించటానికి తగినంతమంది డిగాలీవర్గం వారు లేరు. పారిస్‌నుండి క్రొత్తగా దిగిన వారికి కొద్దికాలంలో స్థానిక అభిప్రాయానికి లొంగిపోగలరని వీరు అనుకుంటున్నారు.

సైనిక తిరుగుబాటుకు సంబంధించిన సమాచారం తెలిసిన వార్తు ముందుకు రావలసిందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ చేసిన బహిరంగ విజ్ఞప్తిని మన్నించిన వారు లేరు.

గతవారంవరకూ ఎంతో సవ్యమైన నడవడికగల వారుగా భావింపబడిన అనేక అధికారులు ఇప్పుడు అల్జీరియా ఫ్రాన్సులోనే ఉండాలని అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది.

ఫ్రాన్సులోబలేనే అల్జీరియాలో కూడా 'మేజే' సెలవుదినంగా ప్రకటించి 'మేజే' విన్యాసాలన్నిటినీ నిషేధించారు.

మొదటి పారాట్రూప్ దళంరద్దు చేయబడిన విదేశీసైనికదళం నేడు జరుపుకోవలసిన వార్షికోత్సవాన్ని రద్దుచేసుకుంది.

అల్జీరియామంత్రి శ్రీ జోక్రే గత రాత్రి జరిగిన ఒక పత్రికా సమావేశంలో ప్రసంగిస్తూ సైనికాధికారుల విప్లవం చెలరేగకముందు వారి పథకాలకు సంబంధించిన ఒకటి రెండు పుకారులనుగురించి మాత్రమే తమకు తెలియవచ్చినట్లు పల్లడించారు.

'నిర్బంధ సైనిక శిక్షణ వ్యక్తిగతంగా నాకు ఇష్టమే'

అయితే అది వెంటనే సాధ్యపడదని కేంద్రమంత్రి శ్రీ దేశాయ్

గౌహతి, ఏప్రిల్ 30: "అందరికి నిర్బంధంగా సైనిక శిక్షణ నివ్వటం వ్యక్తిగతంగా నాకు ఇష్టమే. కాని దేశం వెంటనే ఆ పనిని నిర్వహింపజాలదు" అని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ దేశాయ్ నేడిక్కడ చెప్పారు.

బహిరంగ సమావేశంలో ఉపన్యసిస్తూ శ్రీ దేశాయ్ యింకా యిలా అన్నారు.

"నిర్బంధ సైనికశిక్షణ ప్రజలలో క్రమశిక్షణ నేర్పరచి, కష్టమైన పనులు చేసేందుకు వాళ్ళకు తర్ఫీదునిస్తుంది. ఈ అర్థంలో నిర్బంధ సైనిక శిక్షణకు నేను అనుకూలుణ్ణి. కాని యిందుకు బోలెడంతఖర్చు చేయాల్సివుంటుంది. జాతీయ విద్యార్థి సైనిక దళానికికూడా ఎక్కువ ఖర్చువుతున్నది. వాళ్ళుకూడా తక్కువ ఖర్చయ్యే విధంగా చూడాల్సివుంది.

ప్రజలు యిప్పుడే శిక్షణ పొందాలని వాంఛిస్తే, అందుకు యితర మార్గాలున్నవి. హోంగార్డులుగాను, ప్రాంతీయ సైన్యంలోనుచేరి శిక్షణ పొందవలసిందిగా ప్రజలను శాసిస్తున్నాను."

అస్సాంలోని అన్నివర్గాల ప్రజలు కృతనిశ్చయంతో మొత్తందేశాభివృద్ధికి, ముఖ్యంగా తమ రాష్ట్రాభివృద్ధికి సమైక్యంగా కృషి చేయవలసిందిగా శ్రీ దేశాయ్ విజ్ఞప్తి చేశారు.

అస్సాంలో జరిగిన భాషాసంబంధమైన అల్లర్లను పేర్కొని, రాష్ట్రానికి అపకీర్తి తెచ్చే యిలాంటి సంఘటన జరుగకుండా చూచేందుకు రాష్ట్రప్రజలంతా ఒకటవుతారని ఆశిస్తున్నాను అన్నారు.

పారిస్‌లో బాంబు ప్రేలుడు

పారిస్, ఏప్రిల్ 30: ఇప్పటి యూనివర్సిటీ సిటీలోని అమెరికా భవనంలో గతరాత్రి ఒకపెద్ద టైం బాంబు ప్రేలుడు ప్రమాదం సంభవించింది. ఆరుగురికి గాయాలు తగిలాయి.

నేడు సాయుధ పోలీసులు ఈ భవనాన్ని బాంబుల కొరకు గాలించారు.

ఈ ప్రేలుడువల్ల 7 అంతస్తుల భవనంలో క్రింది అంతస్తుబాగా దెబ్బతింది. ఇంతపెద్ద బాంబు ఇటీవల పారిస్‌లో ఈ విధంగా ప్రయోగింపబడలేదని పోలీసులు అన్నారు. బాంబు బరువు 8,10 పౌనులు ఉండవచ్చునని వారు అన్నారు.

టైం బాంబును మొదటి అంతస్తు ముఖద్వారం వద్ద ఒకసూట్ కేసులో ఉంచారు. సూట్ కేస్ నుండి పొగ రావటం గమనించిన ఇరువురు విద్యార్థులు అది బాంబు దానినుండి దూరంగా వారిపొండి అని హెచ్చరిక చేయకపోతే 12 నుండి విద్యార్థులు మరణించటమో గాయపడటమో జరిగేది.

హెచ్చరికలు చేసిన ఇరువురు విద్యార్థులనూ తలగాయాలతో హాస్పిటల్ చేర్చారు. వైద్యచికిత్సా అనంతరం వలుగురిని హాస్పిటల్‌నుండి విడుదల చేశారు.

మాజీ సైనిక సలహాదారు అరెస్టు

పారిస్, ఏప్రిల్ 30: 1960 జనవరి నుండి 61 జనవరివరకూ ఫ్రాన్సుప్రధాన మంత్రి మైకెల్ డిబ్రెకు ప్రధానసైనిక సలహాదారుగా పనిచేసిన పైలూనిక దళాధికారి జాన్‌నికోట్‌ను నేడు అరెస్ట్ చేశారు.



స్యూ పూర్ణానంద డ్రమెటిక్ థియేటరు (సురభి) అధినేతలకు బందరులో జరిగిన సన్మానసభలో ప్రసంగిస్తున్న కృష్ణాజిల్లా జడ్జి శ్రీ వా[illegible]ఘే; కూర్చున్నవారు శ్రీమతి త్రినాథ్ కోటేశ్వరమ్మ, 'నాట్యభారతి' చెల్లాయమ్మ, 'నాట్య కళాధురీణ' శ్రీ నాగేశ్వరరావు.

విజయవాడ చేనేత సంఘం వివాదం

ట్రిబ్యునల్ తీర్పు

హైదరాబాదు, ఏప్రిల్ 30: విజయవాడ ఆంధ్రప్రదేశ్ చేనేత పనివారల సహకార సంఘం యొక్క యజమానులకు కార్మికులమధ్య వచ్చిన వివాదంలో పారిశ్రామిక వివాద న్యాయస్థానం తీర్పుయిచ్చింది. డా॥ మిల్ ఫయిదల్ అలీఖాన్ న్యాయమూర్తిగా వ్యవహరించారు.

వివాదానికి సంబంధించిన విషయాలు: కనీస రూపాన్ని మార్పు చేయాలి, 1956-57, 1957-58 సంవత్సరాలకు బోనస్ మంజూరు చెయ్యాలి. అమ్మకంపైన కమిషన్‌ను హెచ్చించాలి.

మొట్టమొదట ట్రిబ్యునల్ వారు సొసైటీ యొక్క ఆర్థిక స్థోమతను పరిశీలించారు. దాని ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా లేదని చెప్పారు. ఒక సంస్థలో అధికంగా మిగులు కనపడనప్పుడు బోనస్ అనే ప్రశ్న లేదని ట్రిబ్యునల్ తీర్పుయిచ్చింది. అలాగే అమ్మకాలపై కమిషన్ హెచ్చించే సమస్య కూడా ఉత్పన్నంకాదని చెప్పారు.

ఇక చేనేత రూపాన్ని మార్పు చేసే విషయం ప్రస్తావిస్తూ, జవాన్లకు, అటెండర్లకు చెల్లించే జీతాలు జీవన చేతవానికి తక్కువగా వున్నాయని, కనుక అసిస్టెంటు సేల్సుమన్‌కు నెలకు రూ. 66. అటెండర్‌కు రూ. 61, జవానుకు రూ. 47 సొసైటీ చెల్లించాలని ట్రిబ్యునల్ తీర్పు చెప్పింది.

ఆంధ్రలో మామిడి కాపు

మూడు వంతులు తగ్గుదల

హైదరాబాద్, మే 1: ఈ సంవత్సరం ఆంధ్ర ప్రజానీకానికి మామిడిపళ్లు చాలా తక్కువగా లభించేట్టు కనిపిస్తోంది.

మామిడికాపు ఈ సంవత్సరం సాలీనా ఇగటులో తెలంగాణాలో 40%, ఆంధ్రలో 12% మాత్రము వున్నది. సకాలంలో వర్షము లేకపోవటమే ఇందుకు కారణం. రెండు సంవత్సరాల కొకసారి మామిడికాపు సుందరముగా వుండటం మామూలుగా జరుగుతూ వుంటుంది. నిరుడు కాపు పుష్కలంగా వుంది.

ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రతిసంవత్సరం 1 లక్షా 88 వేల రూపాయలు విలువగల మామిడిపళ్లు ఎగుమతి అవుతూ వుంటాయి.

'కెరీర్ మాస్టర్ల' శిక్షణ ఫలితాలు

హైదరాబాదు, ఏప్రిల్ 30: 1961 ఫిబ్రవరిలో విద్యావృత్తి సహాయక సంస్థలో తరిఫీదుపొందిన కెరీర్ మాస్టర్ల శిక్షణలో ఈ క్రింది అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు:

కుమారి ఎమ్. మంజుల, శ్రీ బి. దశరథరామ్, శ్రీమతి టి. పద్మావతమ్మ, శ్రీమతి జి. సత్యవతి, శ్రీ [illegible]కిషన్ రావు, శ్రీ డి. సుబ్బారావు, శ్రీ ఎమ్. సోమశేఖరరావు, శ్రీ ఎమ్. కృష్ణమూర్తి, శ్రీమతి ఆరోగ్యమేరీ, శ్రీ కె. ఆంజనేయులు, శ్రీ జి. సోమేశ్వరరావు, శ్రీ సయ్యద్ హబీబుర్ రహమాన్, మిస్. కృష్ణమాధుర్, శ్రీ జి. వి. ఆర్. కృష్ణారావు, శ్రీ కె. రాఘవేంద్రరావు, శ్రీ వి. రామకృష్ణారెడ్డి, శ్రీ ఎన్. ఎస్. సన్యాసిరాజు, శ్రీ డి. వి. నరసింహారావు, శ్రీ జె. సురమూర్తి, శ్రీ వి. నారాయణ.

మోతీలాల్ నెహ్రూ చిత్రపటావిష్కరణ

మద్రాసు, ఏప్రిల్ 28: ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్ నిన్నసాయంత్రం హైకోర్టు, న్యాయవాదులసంఘం ఆవరణలో శ్రీ మోతీలాల్ నెహ్రూ చిత్రపటమును ఆవిష్కరించారు. ఈ సందర్భములో మాట్లాడుతూ శ్రీ మోతీలాల్ ను న్యాయ శ్రేష్ఠుడు రాజకీయ ప్రముఖుడు అని చెప్పారు. ప్రారంభంలో సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. చెల్లస్వామి చిత్రపటమును ఆవిష్కరించవలసిందిగా ప్రధాన న్యాయమూర్తిని కోరారు.

కిమ్మాపూరు పంచాయతీ సమితి సభ్యులు

హైదరాబాదు, ఏప్రిల్ 30: పంచాయితీ సమితులు, జిల్లాపరిషత్తులు చట్టం, 1959 సబ్ సెక్షన్ (1) లోని క్లాజు. (3) ప్రకారం పరకాలతాలూకా కిమ్మాపూరు పంచాయితీ సమితికి ఈ క్రింది సభ్యులు ఎన్నికయినట్లు ఎన్నికల అధికారి ప్రకటిస్తున్నారు:

శ్రీమతి రాంబాయమ్మ, శ్రీ మతి మల్లికాంబ, శ్రీయుతులు లాలయ్య, నరసింహరాజయ్య, కె. సంజీవరాజు, ఎస్. రాజేశ్వరావు.

దేవిదయాల్ "కృషిరక్ష"
(Devidayal Krishi Raksha)
ఇన్‌సెక్టిసైడ్స్ & పెస్టిసైడ్స్
Insecticides & Pesticides
ఎన్‌డ్రిన్ - బిహాసిన్ - డిడిటి - క్లోర్‌డేన్ వగైరా
ఐఎస్‌ఐ స్పెసిఫికేషను ప్రకారం తయారైనవి
మద్రాసు - మైసూరు - ఆంధ్ర-కేరళ రాష్ట్రములలోని ముఖ్యప్రదేశములందంతటా స్టాకిస్టులు మరియు డిస్ట్రిబ్యూటర్లు కావలెను.
మరఱులకు వ్రాయండి: AGRO CHEM ENTERPRISES,
186, Royapettah High Road, Madras-14.

క్రూడ్ ఆయిల్ "ఇమాని" ఇంజనులు

హోస్ పైపు ఫ్యాయిల్ పంపులు & వాటిలోనితో అమర్చబడినవి.
హారిజాంటల్ - సింగిల్ - స్పీడ్
5, 7.8, 10, 13 హా.ప. పరిమాణములలో లభించును.
ప్రభుత్వపు అంగీకార లిస్టులోనివి.
తెనువదోట్లలో స్టాకిస్టులు కావలెను.
బీదర్, కమ్మం, నిజామాబాదు, కరీంనగర్, మెదక్, వరంగల్, మహబూబునగర్, నల్గొండ, కర్నూలు, అనంతపూర్, కడప. స్టాక్సువద్ద లభించును:
రాలీస్ ఇండియా లిమిటెడ్,
320, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.

ఇప్పుడే అతని లివర్ విషయమై జాగ్రత్తపడండి
అది విరకాలము అతని ఆరోగ్యము సరిగా కాపాడగలదు.

మానవ శరీరంలో లివర్ ప్రధానమైన బేరరీలరీసంస్థ. దానికి కలిగే వనివిలన్నీ అనేక మార్పులకు చెందుతూ వుంటుంది. తల్లి పాలువదలని, ఇతర ఆహారాలు పిల్లలు తీసుకొనవలసి వచ్చినపుడు దానికి అత్యధికమైన పని కలుగుతుంది. దీనికి తోడు పట్టకచేసే సమయము కలిగే హెచ్చు తగ్గులవల్ల, ఆహారంసక్రమముగా వుండకపోవడం వల్ల సంభవించే మార్పులవల్ల లివర్ చెడిన మందిలిన గుణములు లోపిస్తు, జమ్మీవారి లివర్ క్యూర్ పుష్టిని చేకూర్చే దానికి కూడా పని చేస్తుంది. లివర్‌ను ఆరోగ్యంగా వుంచుతుంది.
జమ్మీవారి

లివర్‌క్యూర్.....
అతని లివర్ పరీక్ష చేయించండి, జమ్మీవారి డాక్టర్ వ్రాతలో మీ పనివంటలో గల పట్టుదాటి వస్తాయి. ఆయన పర్యటన కార్యక్రమం కోసం వ్రాయండి.
పిల్లల లివర్ స్లీనస్ వ్యాధులకు
జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్
బ్రాంచీలు: 17/283-హిందీ వీధి, గాంధీనగర్, బకింగ్ హాం పేటపోస్టు, విజయవాడ-2. * ఓరుగంటివారి వీధి, విజయనగరం సిటీ. 132/1, మహాత్మగాంధి రోడ్డు, కలకత్తా.



ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో,
అక్కడ ఆరోగ్యము వున్నది!
లైఫ్‌బాయ్ వల్బరో స్నానంచేసి, ఆనంద పరవశులై పోంది! అది మీకు ఆరోగ్యవంతమైన హాయి గొలుపుతుంది!
ప్రతిరోజూ మురికి అంటకుండా మనము తప్పించుకోలేము
... లైఫ్‌బాయ్‌యొక్క సమృద్ధియైన మరకక సుగంధ మురికిలోనున్న క్రిములను తరిగిచేస్తుంది.
కుటుంబములో అందరూ లైఫ్‌బాయ్ వాడుటవల్ల ఆరోగ్యవంతంగా వుంటారు!
L.B.XU.2 TL
హిందుస్థాన్ లీవర్ కంపెనీ

చార్మినార్‌పై పని చేయని గడియారం

మరమ్మతు చేయమని కార్పొరేషన్ విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 29: హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నిన్న సాయంత్రం చార్మినార్ దగ్గరి గడియారం మరమ్మతుగూర్చి కాంగ్రెసుసభ్యుడు శ్రీ బుద్ధాంగుప్తా ప్రతిపాదించిన తీర్మానమును ఆమోదించారు.

చరిత్రప్రసిద్ధమైన చార్మినార్ పైన మన్యగావున్న గడియారం చాలాకాలముగా పనిచేయటంలేదు.

గడియారాన్ని మరమ్మతు చేయించవలసిందిగా పురావస్తుశాఖ అధికారులను కోరవలసిందిగా కమిషనర్‌కు సూచిస్తూ స్వల్పముగా సవరించబడిన రూపములో తీర్మానము ఆమోదించబడింది. సమావేశమునకు మేయర్ శ్రీ వేద్ ప్రకాశ్ దుసాజ్ అధ్యక్షత వహించారు.

గంటల పంచాంగం

శ్రీ ప్లవనామ సం॥ వైశాఖ బ॥ విదియ 1961 సం॥ మే 2 మంగళవారం

సుం॥ విదియ రా. 9-14; అనూరాధ తె. 4-5; వర్జ్యం ప. 8-56 ల 10-28రు.

బు॥ తదియ మే 3 బుధవారం

బు॥ తదియ సా. 7-17; జ్యేష్ఠ రా. 2-49; వర్జ్యం ప. 9-22ల 10-58రు.

ఆంధ్రపత్రిక

ఒడుపెరుగని యొనరించిన
పరపర యత్నియము తన సుపంబుల కగు బా
కొడుపుల పని పేయుటకిని
కడాయజము పరమదర్మపథముల శెల్లన్.
(మహాభారతము)

శ్రీ ప్లవనామ సం॥ వైశాఖ బ॥ విదియ
మంగళవారం

దక్షిణాదికి కొత్త రైలు మార్గాలు

ఆ మధ్య రైల్వే మంత్రి శ్రీ జగ్జీవన్‌రాం, ఇప్పుడు ఏప్రిల్ 28న ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ కూడా దక్షిణ భారతంలో క్రొత్త రైలుమార్గాల అవసరాన్ని గురించి పిప్పుకున్నారు అయితే, వీరి హామీలవల్ల విషయం ఎంతమాత్రంస్పష్టం కావడం లేదు. పైగా ప్రధానమంత్రి ఈ క్రొత్త రైలు మార్గాలను మూడవ ప్రణాళికలో మొదలు పెట్టి, నాల్గవప్రణాళికలో కూడా శేషం మిగల్చవచ్చు నన్న భావాన్ని వ్యక్తం చేశారు. అదీగాక, ఇది ఎన్నికల తరుణం అవడం చేతను, దక్షిణాది ప్రాంతం నుంచి రైలుమార్గాలు కావాలని అనధికారులు, అధికారులు కూడా కొరుతున్నందువల్లను, ఇటువంటి హామీదానం ఒకటి చేస్తేనేగాని లాభం లేదన్న భావం కూడా ఇప్పుడు జరుగుతున్న ఈ ప్రకటనలలో ఇమిడివున్నట్లు నన్న అనుమానం కలుగుతున్నది.

రవాణా సౌకర్యం కుంటితం అవుతున్నా ప్రజలు ప్రయాణం విషయమై, ముఖ్యంగా రైలు ప్రయాణం విషయమై, నానా ఇబ్బందులు పడుతున్నా, రైలు ఛార్జీలను, రవాణా రేటులను పెంచటం తప్ప దక్షిణాదికి సంబంధించి నంతవరకు రైలు మార్గాలను ఇతోధికంగా నిర్మించాలన్న ఆలోచన ప్రణాళికా సంఘంవారు గాని, రైల్వే శాఖవారు గాని జరిగిన రెండు ప్రణాళికల కాలంలోను చెయ్యలేదు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి నంతవరకు ఒక్క క్రొత్త రైలు మార్గాన్ని కూడా కేటాయించలేదు. దక్షిణ మరాటా రైల్వే వారి ధర్మమా అని, పూర్వపు నైజాం ప్రభుత్వం ధర్మమా అని పడిన రైలు మార్గాలు తప్ప మరో క్రొత్త రైలుమార్గం ఆంధ్రప్రదేశ్‌కు లభ్యం కాలేదు. పైగా ఈ రైలు మార్గాల నిర్మాణాన్ని గురించి పెట్టుకొన్న సూత్రాలు గూడా పరిశ్రమలులేమి వల్ల, నూతన పరిశ్రమలను స్థాపించడానికి కేంద్రమునకు మనస్సు ఒప్పకపోవడం వల్ల ఆంధ్రప్రదేశ్ దెబ్బతిని పోతున్నది. ఇప్పుడు ఈ క్రొత్త రైలు మార్గాలను గురించిన ఆలోచనలు జరుగుతున్నా యంటే, అవి అస్పష్టంగానే గాక, మూక ఉమ్మడి పద్ధతిని సాగుతున్నాయి. దక్షిణాదికి ఈ క్రొత్త రైలుమార్గాలను కేటాయిస్తామంటున్నారేగాని, ఆ దక్షిణాదిని ఏయే రాష్ట్రాలకు వీటిని కేటాయిస్తారో చెప్పడం లేదు.

ఆంధ్రప్రదేశ్ అవసరాలను కేంద్రం నిరాకరించగల అవకాశం వున్నది అని అనడానికి ఈ ఒక్క అస్పష్ట వైఖరియే గాక, పరిశ్రమల స్థాపన విషయంలో ఈ రాష్ట్రాన్ని పూర్తిగా నిరాదరిస్తూ వుండటం కూడా ప్రబల కారణం అయి కన్పిస్తున్నది. ప్లానింగు కమిషన్ వారు పెట్టుకున్న సూత్రాల ప్రకారం ఎక్కడ భారీ పరిశ్రమలు నెలకొల్పబడతాయో, అక్కడనే క్రొత్తరైలుమార్గాలు గూడా నిర్మాణం చెందుతూ వుంటాయి. ఆంధ్రప్రదేశ్‌కు ఇంతవరకు అమలు జరిగిన ఏ ప్రణాళికలో నూ ఒక్క భారీ పరిశ్రమ కూడా కేటాయించబడలేదు మూడో ప్రణాళికలో నైనా కేటాయిస్తారన్న నమ్మకం లేదు. ఎందుచేతనంటే పైకి జాతీయ దృష్టిని గురించి, రాష్ట్రాభిమానాలు పనికి రాకపోవడాన్ని గురించి ఎన్నికబుర్లు చెప్పినా, అసలు పని జరగడం అంటూ వచ్చే సరికి పెద్దలలోనే రాష్ట్రైక దృష్టి, దురభిమానము గోచరిస్తూ వుండటము, ఆ విధంగా నిర్ణయాలు జరగడము, జరుగుతున్నది. అంతేగాక కేంద్రంలో అంతో ఇంతో ఎలుకుబడి వుండి ఈ పరిశ్రమను ఇవ్వకపోతే కాంగ్రెస్ దెబ్బతింటుంది అని ఢిల్లీలో పెద్దలను నమ్మబల్కిన రాష్ట్రాల వారికే అన్ని సదుపాయాలు కల్గుతున్నాయి. దక్షిణాదిని వున్న రాష్ట్రాలలో అభివృద్ధి విషయంలో తారతమ్యాలు కన్పిస్తూవుండటానకి ఇంతకన్నా వేరే కారణం కన్పించడం లేదు.

ఇప్పుడు పరిశ్రమలలో జరుగుతున్న ఈ రకమైన అన్యాయమే, ఆంధ్రప్రదేశ్‌కు రైలుమార్గాలు కేటాయింపులో కూడా కదని ఎట్లా అనగలం? రాష్ట్రప్రభుత్వం తాను అన్ని విషయాలను కేంద్రంలో గట్టిగా వాదిస్తున్నానని అనడమేగాని, ఆగట్టి వాదం యొక్క ఫలితం ఏమీ ఇంతవరకు ఎందులోను కన్పించడం లేదు. ఇప్పుడు రైలు మార్గాల విషయంలో కూడా ఎప్పటి నుంచో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రణాళికా సంఘాన్ని హెచ్చరిస్తూనే వుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన దగ్గరనుంచి ఈ క్రొత్త రైలుమార్గాల అవసరం అధికమైంది. కాని కేంద్రం మాత్రం రాష్ట్రంమొరను ఆలకించే ఎత్తుమాత్రమే కన్పించడం లేదు. ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క విషయాన్ని గుర్తించవలసివుంది. పెద్ద పరిశ్రమలు ఏర్పడే అవకాశం వుంటేనేగాని, క్రొత్త రైలు మార్గాలను ఇవ్వరు కాబట్టి క్రొత్త రైలుమార్గం ఏ ఒక్కటి కావాలనుకున్నా, రాష్ట్రంలో ఏదోఒక భారీ పరిశ్రమ స్థాపన కోసం కేంద్రాన్ని ఒత్తిడి చెయ్యాలి; ఒత్తిడి చేస్తూనే వున్నామంటే చాలదు. అందువల్ల ఫలితం కన్పించాలి.

వాతావరణం

మద్రాసు, మే 1: రెంటచింతల, హనుమకొండ, నిజామాబాద్, రామగుండంలలో అత్యధికోష్ణం 41 డిగ్రీలు నమోదుఅయింది.

ఇవాళ ఉదయం నమోదుచేసిన నివేదికనుబట్టి తెలంగాణాలో చెదురుగా వర్షించింది.

మద్రాసులో కేవు సాయంత్రంలోగా ఒకటిరెండు చిన్నజల్లులు పడవచ్చు.

సర్వోదయమహాసభలు:

కార్యకర్తలవిభిన్నధోరణులు: పంచాయతీపాలనపై విమర్శ

[ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి]

సర్వోదయపురంలో జరిగిన 13 వ అఖిల భారత సర్వోదయ సమ్మేళనలో పంచాయతీ రాజ్యం ఎన్నికలలో అనుసరించవలసిన విధానం, భూదాన, గ్రామదాన ఉద్యమాల వ్యాప్తి మొదలైన అంశాలపై చర్చలు జరిగాయి. రోజున్నరపాటు పంచాయతీ రాజ్య పరిషత్తు జరగడం ముదావహం.

ఈ పరిషత్తులో మన రాష్ట్రంలో పంచాయతీ సమితులు ఎదుర్కొంటున్న సాధక బాధకాలను సమితి అధ్యక్షులు వివరించారు. ఈ చర్చలకు కేంద్ర సమాజ విజ్ఞాన శాఖా మంత్రి శ్రీ ఎస్. కె. డే, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, రాష్ట్ర ప్రణాళికా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి పోజరు కావడంవల్ల పరిషత్తు చర్చ దృష్ట్యా పంచాయతీ రాజ్య శాసనం సరిదిద్దబడే అవకాశం ఉంది. చర్చలనుబట్టి చూడగా పంచాయతీ రాజ్యం నవలం కావడానికి తీసుకోవలసిన చర్యలపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేయవలసి వుంటుంది.

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లతో కలిసి పని చేయడం కష్టంగా ఉన్నదనీ, వారి సహకారం అంతగా లేదనీ చాలా మంది విమర్శించారు. ఈ ఉద్యోగులను వేరు వేరు శాఖల నుండి నియమించడమే యిందుకు కారణంగా వారు పేర్కొన్నారు. అంటే ప్రభుత్వోద్యోగుల కింకా ప్రజాస్వామ్య పద్ధతులు అలవడలేదన్నమాట. రెవెన్యూ, సహకారాది శాఖలలోనివారిని బి. డి. వో. లుగా నియమించడానికి మారుగా ప్రజాసేవాభిలాషులైన అనధికారులను నియమించే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించవలసిఉంది. ఇప్పటి బి. డి. వో. లకు యిదివరలో ఫిర్కా అభివృద్ధి పథకంలో నియుమితులైన బి. డి. వో. లకు యీ విషయంలో గల తేడా స్పష్టంగా కనిపిస్తోంది.

పంచాయతీ సమితి ఆఫీసులకు సరియైన సిబ్బందిని ప్రభుత్వం యివ్వడం లేదన్న విమర్శ కూడా జోరుగానే ఉంది. ఈ ఆఫీసులు తాలూకా ఆఫీసులుగా మారాయని ఒకరు అన్నారు. కలెక్టరాఫీసులోను, తాలూకాఫీసులోను పనికిరానివారిని యిక్కడికి పంపుతున్నారట. ఈ విషయాన్ని ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించవలసి ఉంది.

శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు సమితి అధ్యక్షులుగా ఉండరాదని శ్రీ దే స్పష్టం చేశారు. ఈ అభిప్రాయంతో శ్రీ జయప్రకాష్ నారాయణ కూడా ఏకీభవించారు. ఈ విజ్ఞప్తిని అనుసరించి గణవరం పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ చింతలపాటి వరప్రసాదమూర్తిరాజు తమ సమితి అధ్యక్ష పదవికి రాజీనామా నిస్తున్నట్లు సమావేశంలో ప్రకటించారు. దేశం మొత్తంమీద అధ్యక్ష పదవికి రాజీనామా యిచ్చిన ప్రప్రథమ గౌరవం శ్రీ మూర్తిరాజుకు దక్కింది.

అయితే శాసన సభ్యుడుగాఉన్న సమితి అధ్యక్షునివల్లను, శాసన సభ్యుడుగాని సమితి అధ్యక్షునివల్లను ప్రభుత్వం విభిన్న విధానాలను అవలంబిస్తోందన్న విమర్శ ఉంది. ఈ విచక్షణ శోచనీయం. ఈ విషయంలో ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తేనే పంచాయతీ రాజ్య పథకం సఫలం అవుతుంది.

మంచి ముఖ్యమైన విషయం ఏమంటే—పంచాయతీ రాజ్యానికి అర్థికపిష్టవం కలుగచేస్తామని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రకటించారు. క్రమంగా ప్రజాహిత కార్యాలన్నిటినీ అమలుపరచే బాధ్యతను సమితులపరం చేయనున్నట్లు ఆయన తెలుపడం హర్షనీయం. ముఖ్యమంత్రి యీ ప్రకటనను రాష్ట్రవతి రాజప్‌బాబు సమక్షంలోనే చేశారు.

ఆర్థిక సమత్వ సాధనలో శ్రీ సంజీవయ్య శ్రీ జయప్రకాశ్‌తో ఏకీభవిస్తూ, మరో అడుగు ముందుకు వేశారు. గ్రామాలలోని భూమి ఉమ్మడి ఆస్తి కావాలనడమే కాకుండా అన్నులను కూడా ఉమ్మడిగా అనుభవించాలని ముఖ్యమంత్రి అన్నారు. పంచ భూతాలలో నాలుగింటిని—నీరు, గాలి, వెలుతురు, ఆకాశం అందరూ అనుభవిస్తూండగా, ఐదవదయిన భూమిని మాత్రం అంతా ఎందుకనుభవించరాదని ఆయన ప్రశ్నించారు.

సర్వోదయ సమ్మేళనలో పంచాయతీ రాజ్యంపై జరిగిన చర్చ తక్కిన చర్చలకన్నా ఉపయుక్తమైనదని చెప్పవచ్చు. పంచాయతీ రాజ్యం జిల్లా స్థాయిలో ఆగిపోకుండా రాష్ట్ర స్థాయిలోను, కేంద్ర స్థాయిలోను ఏర్పాటు జరుగవలసి ఉన్నదనీ, అప్పుడే నిజమైన పంచాయతీ రాజ్యం ఏర్పడుతుందనీ కేంద్ర సమాజ వికాస శాఖా మంత్రి శ్రీ డే అన్నారు. అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకోబోయే చర్యలను పరిశీలించవలసి ఉంది.

సర్వోదయవాదులు-ఎన్నికలు

సర్వోదయ సమ్మేళనం ఎన్నికలలో యీ క్రింది విషయాలను ప్రజలకు తెలియ అభ్యర్థులను నిలపరాదని నిర్ణయిస్తూ, ఉత్తమమైన వారిని ఎన్నుకొనడంలో ప్రబోధం చేయాలని తీర్మానించింది.

ఎన్నికలలో ప్రత్యక్షంగా పాల్గొనాలని యువకవర్గం కోరుతోంది. ఇందుకు పెద్దలు అంగీకరించడంలేదు. సర్వోదయంలో ప్రధాన పాత్ర వహిస్తున్న వారంతా కాంగ్రెసు సంస్థకు చెందినవారే; ఈసమ్మేళనకు సర్వోదయ ఉద్యమానికి ప్రభుత్వ తోడ్పాటు పూర్తిగా ఉంది. ఈ పరిస్థితిలో సర్వోదయ కార్యకర్తలు ఎన్నికలలో ఇతర పార్టీ అభ్యర్థి కాంగ్రెస్ అభ్యర్థికన్నా ఉత్తముడైతే కాంగ్రెసుకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తారా అన్నది సంశయాస్పదం. తీర్మానం మాత్రం పార్టీలతో సంబంధం లేకుండా వ్యవహరించాలని కోరుతుంది కాని ఆచరణలో ఎంతవరకు సాధ్యమో చూడాలి.

ఎన్నికల విషయమై సర్వోదయ కార్యకర్తలలోని వృద్ధులకు, యువకులకు మధ్య తీవ్రమైన ఘర్షణ సాగుతోంది. మరికొంత కాలంలో సర్వోదయ ఉద్యమం తన సొంత అభ్యర్థులనే ఎన్నికలలో నిలబెట్టి తీరవలసి ఉంటుందనీ, ఇందుకు వృద్ధ నాయకులు అంగీకరించకపోతే యువకులు విడిపోయి వేరుగా ఉద్యమాన్ని కొనసాగించే అవకాశం కూడా ఉన్నదనీ, ఒక యువక కార్యకర్త అన్నాడు.

ఎన్నికలలో అభ్యర్థుల నియామక బాధ్యత రాజకీయ పక్షాల అధీనంలో ఉండరాదనీ, ఇందుకు వోటర్ల కౌన్సిల్స్‌ను ఏర్పాటు చేయాలనీ శ్రీ జయప్రకాశ్ సూచించారు. ఈ ప్రతిపాదనను ఏ రాజకీయ పక్షమైనా ఆమోదిస్తుందా అన్నది ప్రశ్న.

భారత, చైనా సరిహద్దు వివాదాన్ని మధ్యవర్తి పరిష్కారానికి వదలి పెట్టాలని శ్రీజయప్రకాశ్ సూచించడం శోచనీయం. కమ్యూనిస్టులయినా చెప్పలేని విషయాన్ని జయప్రకాశ్ చెప్పారు. "మన వైపునఉన్న సాక్ష్యం సంపూర్ణంగా సమస్యను మన కనుకూలముగా నిర్ణయించగలిగినదని నిస్సందేహముగా మనము విశ్వసిస్తున్నాము. బహుశః చైనావారు అట్లే తమ వైపును గూర్చి విశ్వసిస్తూ ఉండవచ్చు. ఇదినా సూచనకు బలము నిచ్చు విషయము" అన్నారాయన. సరిహద్దు వివాదంపై భారత ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు, వివిధ పార్టీలు సమర్థిస్తూండగా మధ్యవర్తిత్వానికి యీ సమస్యను వదలాలనడం మన వాదాన్ని బలహీనపరచడమే కాగలదు. వేలకొలదీ వదరవు మైళ్లు దురాక్రమణ జరిపిన దేశంతో బేరానికి దిగడం మన సార్వభౌమాధికారాన్ని మనం వదలుకొనడంతోనే సమానం.

భూదానోద్యమం

ఇకపోతే భూదానోద్యమం సాధించిన ఫలితాలన్ను పరిశీలించవలసి ఉంది. వదేళ్ల లోను దేశంలో యీ ఉదమం 43 లక్షల ఎకరాలను సంపాదించింది. ఐతే దీనిలో 12 లక్షల ఎకరాలు పైగా సాగుకు ఉపయుక్తమైనవి కానిదే. పేరు ప్రతిష్ఠలకోసం ఎందుకూ కొరగాని భూమిని దానం చేస్తున్నారని దీనివల్ల తేలుతోంది. సేకరించిన భూమిలో 8 లక్షల ఎకరాలను మాత్రం పంచ గలిగారు. ఈ పంపిణీ యింత నెమ్మదిగా సాగడం శోచనీయం. ఈ సంవత్సరం ఆఖరుకు మిగిలిన భూమినంతటినీ పంచివేయాలని యీ సమ్మేళనంలో నిర్ణయించడం ముదావహం. వినోబాజీ యిదివరకు బీహారులో 27 మాసాల కృషి ఫలితంగా 27 లక్షల ఎకరాలు భూమి ప్రోగు చేశారు. ఈ రాష్ట్రంలో 32 లక్షల ఎకరాలు సమకూరితే రాష్ట్రంలోని భూమిలేని వారికి సరిపోతుందని అంచనా వేశారు. అందువల్ల రాజేంద్రప్రసాద్ జన్మ దినమైన డిశంబరు 3 వ తేదీకి మిగిలిన 11 లక్షల ఎకరాలను సాధించాలని కార్యకర్తలు నిర్ణయించారు. ఈ జన్మ దినానికి మరో ప్రాముఖ్యం కూడా కలిసి వచ్చిందని, డిశంబరు 3 న రాజేంద్రబాబు దేశంలోని అత్యున్నతమైన అధికార స్థానంనుంచి విరమించుకోగలరనీ, దానివలన ఆ మహనీయుడు అక్కడినుండి వైదొలగుచున్నందున బేదము, ఆయనను సన్మానించవలెనను ఆవేశము సహజముగ ఆదివాసులకు ప్రాధాన్యము నొసగినవని జయప్రకాశ్ ప్రకటించారు.

ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌లోని భూదానోద్యమ పరిస్థితిని పరిశీలించవలసిఉంది. ఇతర రాష్ట్రాలలోకన్నా మన రాష్ట్రంలో పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నదనే చెప్పాలి. ఇక్కడి నాయకులపై విమర్శ చాలా హెచ్చుగాఉంది. యువకులకు స్థానం యివ్వకపోగా, ఉన్న నాయకులు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదన్నవాదం ఉంది.

ఆంధ్ర భూదానోద్యమ నాయకులు సర్వోదయ సమ్మేళనం ప్రజలకు తెలియ జేయవలసిఉంది. బడ్జెలు తాలూకాలో 500 వరకు గ్రామదానాలు వచ్చాయి. ఇక్కడ వీరు సాధించిన ఫలితాలేమిటి? గ్రామదాన గ్రామాలలో మార్పులు ప్రత్యేందుకు ప్రభుత్వం ముప్పదివేల రూపాయలను గత సంవత్సరం యిచ్చింది. దీనిలో ఎంత ఖర్చు అయింది? ఎక్కడ ఖర్చయింది? కోరాపుట్ జిల్లాలో 4300 గ్రామ దానాలోను ప్రయోగం నిమిత్తం కేంద్ర ప్రభుత్వం రు. 3 లక్షలు మంజూరు చేసినట్లు తెలిసింది. ఈ ధనం ఏవిధంగా వ్యయమైందని? సాధించిన ఫలితాలు ఏమిటి? ఈ గ్రామాలనుండి కొంతమంది కార్యకర్తలు బయటికి వెళ్ళిపోవలసిన పరిస్థితి ఎందువల్ల కలిగింది? ఆంధ్రలో ప్రతి ఏటా సంపత్తి దానం ద్వారా రు. 10 వేలు మాత్రాంజలి ద్వారా రు. 7 వేలు వస్తుందని అంచనా. ఈ సొమ్ముఏవిధంగా ఉపయోగిస్తున్నారు? ఏంత నిల్వవుంది? ఖర్చువివరాలు? గ్రామదాన గ్రామాలలో పని చేసేందుకు 40 కార్యకర్తలకు నెలకు రు. 55 వంతున భత్యం యిచ్చి బొంబాయిలోని హోరా కేంద్రంలో రెండేళ్లపాటు శిక్షణ ఇచ్చారే! వీరిలో ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారు? ఎవరెవరిని ఎక్కడ నియమించారు? అసలు ఎవరికీ ఉద్యోగాలు యివ్వనేలేదని మాకు సమాచారం అందింది. ఇది నిజమైతే యిందుకు కారణాలు ఏమిటి? ఒక్కొక్కరికీ సాలీనా రు. 1800 వంతున సుమారు ఇరవై మంది కార్యకర్తలకు భాదీ కమిషన్ ధనం యిస్తోంది కదా. ఈ ఇరవైమందీ ఎవరు? ఎక్కడ ఏమి చేస్తున్నారు? ఆరుగురో, ఏడుగురో కలిసి యీ ఉద్యమాన్ని స్వప్రయోజనాల సాధనకు వినియోగించుకుంటున్నారని యువ కార్యకర్తలు విమర్శిస్తున్నారు.

మరో విషయం ఏమంటే ఇజ్రేల్‌లో సహకార సేద్యంలో శిక్షణపొంది వచ్చినవారు మన గ్రామదాన గ్రామాలలో చేస్తున్న కృషి ఏమిటి? ఆంధ్ర సర్వోదయ మండలి అధ్యక్షుడు హృదయ పూర్వకంగానే కృషి చేస్తున్నారుకాని మిగిలిన వారాయనకు అడ్డు తగులుతున్నారనీ, మండలి కృషిపై సమగ్ర నివేదికంను అందజేయడం లేదనీ విమర్శిస్తున్నారు. ఈ నాయకులు ఏడు, ఎనమండ గురులోను ముగ్గురు ఒకటిగా ఉండి తక్కిన వారి ఆటలు సాగనీయడం లేదట. క్రిందటి సంవత్సరం సర్వ సేవా సంఘ ప్రతినిధుల ఎన్నికకు యీ నాయకులలో యువకులు పోటీ పెట్టారట కూడా. అయితే ఈ ఎన్నికలను సక్రమంగా నిర్వహించకుండా, ఒక తమాషా పద్ధతిలో తామే ఎన్నికైనట్లు నాయకులు ప్రకటించుకున్నారట. ఈ పరిస్థితుల కారణంగా ఆంధ్ర నాయకులపై తీవ్రమైన అసంతృప్తి ఉంది. దీనిని నాయకులు తొలగించవలసి ఉంది. లేకపోతే ఉద్యమమే పూర్తిగా దెబ్బ తింటుందనడంలో అనుమానం ఎంతమాత్రంలేదు.

సర్వోదయ సమ్మేళనకు చేసిన ఏర్పాట్లు చక్కగా ఉన్నాయి. ఇరవై రోజుల వ్యవధిలో అంత బాగా ఏర్పాటు చేయడం ప్రశంశనీయం. ఇందుకు ముఖ్యంగా శ్రీ మూర్తిరాజు అభినందనీయుడు. జిల్లాలోని రాజకీయ స్పర్థలతో కొంతమంది యీ సమ్మేళనకు సహాయ నిరాకరణ ప్రచారం చేశారట కూడా. ఇక్కడ ప్రత్యేకించి ఆంధ్ర దేశపు పిండివంటలనే తయారు చేయడం గమనించవలసిన విషయం. వివిధ రాష్ట్రాల వారు యీ పిండి వంటలకు ఎంతో సంతోషం వెలిబుచ్చారు.

ఇక్కడ 'సర్వోదయపురం' పేరుతో ఒక రైల్వే స్టేషనును నిర్మించారు. ఇందుకు సుమారు లక్ష రూపాయలు ఖర్చు అయిందని అంచనా. ఈ ఏర్పాట్లు కె. ఎస్. కృష్ణారావు అధ్వర్యంలో సాగాయి. మొత్తం 183 మంది ఉద్యోగులు పని చేశారు. పురుషులకు, స్త్రీలకు వేరు వేరు కౌంటర్లను—మొత్తం ఎనిమిదింటిని ఏర్పాటు చేశారు. ఇక్కడ ప్లాట్‌ఫారం వేసేందుకు 13 అడుగులు ఎత్తు చేయవలసి వచ్చింది.

తంతి తపాలా ఏర్పాట్లు కూడా ప్రశంశనీయం. ఇక్కడ ఏర్పాట్లకు వీరికి నూరు రూపాయలు మాత్రం వ్యయమైంది. ఈ తపాలాఫీసు మార్చి 25 నుంచీ పని చేసింది. ఇక్కడినుండి వీరు 12 వేల ఉత్తరాలను, యితర ప్రాంతాలకు పంపారు. సుమారు పదివేల ఉత్తరాలను యిక్కడ బట్వాడా చేశారు. తపాలా ఏర్పాట్లు వర్షిమ గోదావరి జిల్లా సూపరింటెండెంటు శ్రీ డి. గంగన్న అధ్వర్యంలో జరిగాయి. శ్రీ వై. యజ్ఞనారాయణశర్మ టెలిఫోన్ శాఖకు, శ్రీ టి. ఎస్. సుందరరావు టెలిగ్రామ్ విభాగానికి అధ్వర్యం వహించారు. తంతి తపాలా అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ శివకామయ్య, శ్రీ పి. ఎస్. చిదంబరం పర్యవేక్షణ చేశారు. పోస్టు మాస్టర్ జనరల్ మార్కస్‌డేలిమా 19, 20 తేదీలలో యిక్కడే ఉన్నారు.

ఇక్కడ సమ్మేళన కాలంలో 200 ట్రంక్‌కాల్స్‌ను బుక్ చేశారు. ఇంగ్లీషు, తెలుగు దిన పత్రికలు పి. టి. ఐ. వార్తా సంస్థ కలిసి 45 వేల పదాలను, హిందీ పత్రికలు రెండువేల పదాలను వాడారు.

ఇక్కడ నీటిని ప్రజారోగ్యశాఖ (ఇంజనీరింగ్ విభాగం) సరఫరా చేసింది. రోజుకు లక్ష గాలనుల నీటిని సరఫరా చేసినట్లు ప్రజారోగ్యశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ రామప్రసాద్ తెలిపారు.

ఢిల్లీకి శ్రీధర్ రాక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: అమెరికా అధ్యక్షుడితు కెనెడీ శాంతిసంఘ డైరక్టర్, శ్రీ బూర్గెంటు శ్రీధర్ నేడు భారత రాజధానికి వచ్చారు. వారితో పాటు, సంఘంలోని మరో నలుగురు సభ్యులు వచ్చారు. మంగళవారంనాడు ఈ ప్రతినిధి వర్గం భారత ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకుని భారత వ్యవసాయం, తదితర రంగాలకు ఈ సంఘం చేయగల సహాయం గూర్చి ముచ్చటిస్తుంది.

శ్రీ శ్రీధర్, రేపు పంజాబ్‌కు విమానంపై వెళ్తారు. వారచట చండీఘర్, లుధియానా తాలూకాల్లోని కొన్ని గ్రామాలను సందర్శించి, అధికారులతో చర్చిస్తారు ఆ ప్రాంతాలలో ఇటీవల అమలుచేయబడిన 'పేకేజీ కార్యక్రమం' పరిశీలిస్తారు.

శ్రీ శ్రీధర్, నేడు, ఢిల్లీలో, టిస్తారు.



అమెరికా రాయబారి, శ్రీ జె. కె. గాల్‌బ్రెత్ సు కలుసుకున్నారు. శ్రీ శ్రీధర్ భారతదేశం లో ఐదురోజులు పర్యటిస్తారు.

కటాంగా, ఓరియెంటేల్ ప్రావిన్సులు: కాంగోనాయకుల హెచ్చరిక

లియోపాల్డ్‌విల్లికి త్వరలో షోంబే

తరలింపు: కాంగో సమైక్యతకు కృషి

కోక్విల్హాట్ విల్లి, మే 1: కటాంగా, ఓరియెంటేల్, కివూ ప్రభుత్వాలపై తీవ్రచర్యలు తీసుకోగలమని కాంగో కేంద్ర ప్రభుత్వం నిన్న హెచ్చరించింది. తమ అధీనంలో వున్న కటాంగా అధ్యక్షుడు శ్రీ మోసే షోంబేను రహస్యంగా లియోపాల్డ్‌విల్లికి పంపనున్నట్లు వెల్లడించింది కూడా.

బుధవారంనాడు యిక్కడ కాంగో నాయకుల మహాసభనుంచి కటాంగా అధ్యక్షుడు నిష్క్రమించినప్పటినుంచి కాంగో కేంద్రప్రభుత్వ అధికారులు చేజిక్కించుకున్నారు.

శ్రీ షోంబే కాంగో అభ్యుదయ నిర్మాణపథంలో అవరోధాలు కలిగించాడని, ఒప్పందాలను మంటగలిపాడని, దండయాత్రలు సాగించారని లియోపాల్డ్‌విల్లి అధికారులు నిన్న విలేఖరులతో ముచ్చటించిన సందర్భంలో ఆరోపించారు.

లుముంబా అభిమానుల పాలనలో వున్న ఓరియెంటేల్, కివూ రాష్ట్రాలలోని సైన్యాలు స్థానికాధికారులతో సహకరించరాదని కాంగో కేంద్రనాయకులు ప్రకటనలు చేశారుకూడా.

షోంబే పోలీసు దళాలను నిరాయుధం చెయ్యడంలోను, కటాంగా నుంచి విడికి సైనికుల, సలహాదారుల పీడవదిలించుకోవడంలోను సహాయపడవలసిందని బెల్జియం రాజ్యసమితిని అర్థిస్తారు చారుకూడా.

షోంబే అధికారాన్ని నిర్మూలించి, కటాంగాను, దాని సర్వ సంపదలను కాంగోకు తిరిగి చేర్చడంలో సమితి సహాయ సహకారాలు పొందడమే కాంగో అధికారుల ఉద్దేశమని పరిశీలకులు భావిస్తున్నారు.

షోంబే విధానాలను సమితి బహిరంగంగా వ్యతిరేకిస్తూ వున్నది. కాంగో సమైక్యం కావాలని ఆదినుంచి వాదిస్తున్నది కూడా.

శ్రీ షోంబేను లియోపాల్డ్‌విల్లిలో ఒక భవనంలో పెట్టివుంచుతామని లియోపాల్డ్‌విల్లి శాంతి రక్షణశాఖ అధినేత శ్రీ విక్టర్ ఎన్‌డెకా నిన్న కాంగో రాజధానిలో ప్రకటించారు.

విలేఖరుల ప్రశ్నలకు ఆయన జవాబిస్తూ "ఏరోజున, ఎప్పుడు షోంబేను లియోపాల్డ్‌విల్లికి తరలిస్తామో మీకు చెప్పం" అని అన్నారు.

కేంద్రప్రభుత్వ విదేశాంగమంత్రి శ్రీ బాంబాకోంతకుముందుగోక్విల్హాట్ విల్లి శ్రీ షోంబే కోక్విల్హాట్ విల్లిలోనే ఎంతకాలమైనా నిర్బంధింప బడగలడని అన్నారు.

శ్రీ షోంబే కాంగో ప్రజల ప్రయోజనాలకు భిన్నంగా ప్రవర్తించాడని, కాంగోనాయకుల మహాసభను భగ్నం చేసే ఏకైకలక్ష్యంతోనే ఆయన కోక్విల్హాట్ విల్లి వచ్చినారని చెప్పారు.

శ్రీ షోంబే ప్రస్తుతంకోక్విల్హాట్ విల్లి కోసలో ఒక భవనంలో వున్నాడు. జనరల్ జోసఫ్‌మొబుటూ సైనికులు ఆ భవనంచుట్టూ కాపలా వున్నారు.

సైన్యం అనుమతిలేనిదే ఎవ్వరినీ లోనికి పోనివ్వడంలేదు.

"కాంగోను నిర్మూలించ యత్నించిన లుముంబాను మేము ప్రతిఘటించాము. లుముంబా మార్గాన్ని అనుసరించే ఎవ్వరిపై సైనా అట్టి చర్య తీసుకోగలము" అని శ్రీ బాంబాకో హెచ్చరించారు.

విమానాశ్రయంలో షోంబేను నిలిపివుంచిన సంఘటన గురించి ఆయన ప్రస్తావించి "షోంబేను ఖైదీగా వుంచే ఉద్దేశంకాని మాకులేదు. ఆయన వెళ్ళిపోకుండా ఆపడం మా ఉద్దేశం" అని అన్నారు.

షోంబేను దేశద్రోహిగా వర్ణించి, లుముంబాను ఆయన రాజకీయ రంగం నుంచి పంపివేసిన మీదట కాంగో నాయకులతో సహకరించడమే లేదని వక్కాణించారు.

కోక్విలాహాట్ విల్లిలో జరుగ వలసిన మరొక సమావేశానికి శ్రీ షోంబేను పిలవడంకు కాంగో అధికారులు నిర్ణయించినట్లు తొలివార్తలు తెల్పుతున్నవి.

కాంగోలో సైనికుల క్రౌర్యం

లియోపాల్డ్‌విల్లి, మే 1: శుక్రవారంనాడు కసాయ్‌ప్రాంతంలో కాంగోలీ సైనికులకు పట్టుబడిన ఇద్దరు బ్రిటిష్ అధికారులు, ఇద్దరు స్వీడిష్ దేశస్థు లతీతగతీ తెలియలేదు. బహుశా వారు మరణించి వుంటారనుకొంటున్నారు.

లేఖలు

నందికొట్కూరు బస్సులు

ఆర్యా!

నందికొట్కూరునుండి కర్నూలుకు 18 మైళ్ళు వున్నది. కాని కొన్ని బస్సులలో 90 నయాపైసలు మరి కొన్ని బస్సులలో 94 నయాపైసలు, వసూలుచే

53 కోట్ల రూపాయల ఋణ సహాయం

బ్రిటన్‌తో ఒప్పందాలపై సంతకాలు

న్యూఢిల్లీ, మే 1: యునైటెడ్ కింగ్‌డంనుండి భారత దేశానికి 53 కోట్లరూపాయల పరపతికి సంబంధించిన రెండు వప్పందాలపై నేడు సంతకాలు జరిగాయి. అభివృద్ధిప్రణాళికల నిమిత్తము ఇంగ్లండునుండి భారత దేశానికి ఇంతవరకు మొత్తం రు 160 కోట్లు అప్పు లభించింది.

ఇప్పుడు ఇస్తున్న అప్పును తృతీయ ప్రణాళికకు స్టర్లింగు నిల్వలు తగ్గిపోకుండా నిలబెట్టుటకు వినియోగిస్తారు.

ఇంగ్లండు ప్రభుత్వం తరపున హైకమిషనర్ సర్ పాల్ గోర్ బూత్, భారతప్రభుత్వంతరపున ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి శ్రీ యల్. కె. ఝా వప్పందాలపైన సంతకాలు చేశారు.

ఒక వప్పందము ననుసరించి తృతీయ ప్రణాళిక నిమిత్తము ప్రాథమిక విరాళముగా బ్రిటన్ రు 40 కోట్లు ఇస్తున్నది. ఘనద్రవాంతర ప్రాంతాల అభివృద్ధికి బ్రిటన్ ఇస్తున్న అప్పులలోకల్లా ఇదే పెద్దమొత్తము.

రెండవ వప్పందము ననుసరించి 1961-62 లో వ్యాపారలేదాను భర్తీ చేసుకొనుటకుగాను రు 13 కోట్ల 13 లక్షలు ఇస్తారు. ఈ మొత్తమును భారత దేశము వెంటనే వినియోగించుకొనవచ్చును, ఇంగ్లండునుంచి ఇవ్వ మొచ్చిన సరుకులను తెప్పించుకోవచ్చును.

మాస్కోలో మే దినోత్సవం

గెగారిన్‌కు ప్రముఖస్థానం

మాస్కో, మే 1: నేడిచ్చట రెడ్ స్క్వేర్‌లో జరిగిన బ్రహ్మాండమైన మే దినోత్సవ విన్యాసాలలో రష్యా తొలి అంతరిక్ష ప్రయాణికుడు మేజర్ యూరీ గెగారిన్ గౌరవస్థానాన్ని స్వీకరించాడు. ప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌కు ఎడమవైపున నిలిచి విన్యాసాలను తిలకించారు.

రష్యా ప్రముఖ వాయకులందరూ తనచుట్టూ నిలచివుండగా, సోవియట్ రక్షణమంత్రి మార్షల్ రొడియాన్ మెలినోవస్కీ, గెగారిన్ సోవియట్ పౌరుడు కావడం గర్వకారణమంటూ ప్రశంసిస్తూ వుండగా యువకుడైన తొలి అంతరిక్ష యాత్రికుడు నిశ్చలంగా నిలబడి వున్నారు.

మార్షల్ మిలినోవిస్కి లెనిన్, స్టాలిన్‌ల సమాధి అగ్రభాగాన నిలచి ప్రసంగించారు. ఆయనకు ముందు వేలకొలదిమంది సైనికులు, మాస్కో పౌరులు నిలబడారు. రష్యా, యూరపులలోని కోట్లమంది ఈ దృశ్యాన్ని టెలివిజన్‌లలో చూశారు.

విన్యాసాలు ప్రారంభం కావడానికి ముందు మేజర్ గెగారిన్ సోవియట్ ప్రజలను ఉద్దేశించి ఒక ప్రసంగం చేస్తూ తన అంతరిక్ష యాత్రను జయప్రదం చేసినందుకు సోదర కార్మికులను అభినందించారు.

60-61 లో భారత్ చెల్లించిన వడ్డీ 24.65 కోట్లు

న్యూఢిల్లీ, మే 1: విదేశాలనుండి తీసుకున్న ఋణాలకయిన వడ్డీక్రింద 1960-61 లో విదేశీ వినిమయ ద్రవ్యంలో భారత్ 24.65 కోట్లు చెల్లించిందని ఆర్థిక మంత్రి శ్రీ దేశాయ్ శ్రీ డి. సి. శర్మకు వ్రాతమూలకంగా నేడు లోక్‌సభలో తెల్పారు.

సూర్యాపేట పురపాలక సంఘం

కమ్యూనిస్టుల ఘోర పరాజయం

సూర్యాపేట, ఏప్రిల్ 28: సూర్యాపేట పురపాలక సంఘానికి 26 వ తేదీన జరిగిన ఎన్నికల్లో మొత్తం 16 సీట్లలోను 14 సీట్లు కాంగ్రెసు గెలుచుకుంది. మిగిలిన రెండు స్వతంత్రులకు లభించాయి. కమ్యూనిస్టులు అన్నిసీట్లకు పోటీచేసి ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకోనలేక ఘోర పరాజయాన్ని పొందారు చివరకు. పూర్యాపేటలో గత రెండు ఎన్నికల్లో గెలిచిన కమ్యూనిస్టు శాసన సభ్యుడు శ్రీ ధర్మభిక్షంకూడా ఈ పురపాలక సంఘం ఎన్నికల్లో ఓడిపోయారు. కమ్యూనిస్టు పార్టీకి కంచుకోట అని ప్రసిద్ధి చెందిన నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ ప్రజాభిమానాన్ని పూర్తిగా కోల్పోయిందని ఈ ఎన్నికలవల్ల ధృవపడినట్టు అందరూ భావిస్తున్నారు.

కాంగ్రెసుపక్షాన గెలుపొందిన వారిలో శ్రీయుతులు కె. రామకృష్ణారెడ్డి, డాక్టర్ జి. హెచ్. వి. శిర్మ, చల్లా శీతయ్య, కోలలచ్చయ్య, వి. సరసింహారెడ్డి, ఓరుగంటి రామనర్సయ్య, కోదాటి రాంరావు, దర్శనిరి హనోనేని, బి. లక్ష్మయ్య, పి. లచ్చయ్య, ఎం. వీరయ్య గెలిచారు. స్వతంత్రులుగా శ్రీయుతులు మొయినొద్దీన్, ఉప్పల రామమూర్తి గెలుపొందారు. కాంగ్రెసు ప్రత్యర్థులు ఇద్దరి డిపాజిట్లు దక్కలేదు.

దలైలామా పెట్టుబడి

రాజ్యసభలో వివరణ

న్యూఢిల్లీ, మే 1: బీహార్‌లోని హజారీబాగ్ జిల్లాలోని ఇనుపపంపుల కర్మాగారంలో దలైలామా, ఆయన అనుచరులు కలిసి 15 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టినట్టు మంత్రి శ్రీ మనూభాయ్‌షా నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సందర్భంలో చెప్పారు. ఈ కర్మాగారానికి అనుమతి పొందిన మూలధనంకోటి రూపాయలు. అందులో చెల్లించిన వాటాధనం 40 లక్షల రూపాయలు.

ప్రధాని శ్రీ నెహ్రూ కొన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతూ దలైలామా ఆయన అనుచరులు చందాలాభాలను భారతదేశంలోని టిబెట్ శరణార్థులు సంక్షేమానికి వినియోగించగలరని చెప్పారు. ఈ పెట్టుబడులు పెట్టడంలో భారత ప్రభుత్వాన్ని సంప్రదించలేదని, కాగా సమ్మతమైన కంపెనీలలో పెట్టుబడులు పెట్టవచ్చుననే సలహా ఇచ్చామన్నారు.

పంచాయతీల్లో బాధ్యతల పంపిణీ

పిప్పరసభలో మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

(స్వకీయ విలేకరి)

తాడేపల్లి గూడెం, ఏప్రిల్ 28: "అధికార కేంద్రీకరణలో భాగ్యతులు నలుగురు పంచుకోవాలి పంచాయతీ రాజ్యం అమలు జరుపు కొనడంలో కొన్ని లోపాలు వుండవచ్చు ఆ లోపాలను సద్దుకొని ముందుకు పోవాలేకాని మరొకమార్గంలేదు" అని ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇక్కడకు ఏడు మైళ్ళదూరంలోని పిప్పర గ్రామంలో 8500 రూ లతో నిర్మించిన ప్రాథమికపాఠశాల భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

శ్రీ కొల్లే పరపాపయ్య జ్ఞాపకార్థం ఇచ్చిన రెండువేల రూపాయల విలువ అయిన స్థలంలో పాఠశాల భవనం నిర్మించారు. గణపవరం పంచాయతీ సమితి, పిప్పర పంచాయతీ భవనానికి అయ్యే ఖర్చు భరించింది.

పార్లమెంటు సభ్యురాలు కుమారి మోతే వేదకుమారి పతాకావిష్కరణ చేశారు. పంచాయతీ అధ్యక్షులు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి మంత్రికి సన్మానపత్రం సమర్పించారు. సభకు శాసన సభ్యులు శ్రీ గాదిరాజు జగన్నాథరాజు అధ్యక్షత వహించారు. శాసన సభ్యులు శ్రీ చింతలపాటి వరప్రసాదమూర్తిరాజు ప్రసంగించారు. సభకు క్రీయతులు అల్లూరి బాపినీడు (జిల్లా పరిషత్తు అధ్యక్షులు) జాయింటు కలక్టరు శ్రీ ఇ. జగన్నాథాచారి, శ్రీ అదిల్ బేగ్ (జిల్లా పరిషత్తు కార్యదర్శి) తుమ్మలపల్లి సూర్యనారాయణమూర్తి, బి. డీ. వో. శ్రీ కె. సింహాచలరాజు హాజరైనారు.

కొమ్మర పాఠశాల

కొమ్మర గ్రామంలో ఎనిమిదివేలు ఖర్చులో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనానికి ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతి వహించారు. ఈభవనానికి గణపవరం పంచాయతీ సమితి వాలంటీరులు ఇచ్చింది. మిగతా సొమ్ము గ్రామపంచాయతీ, ప్రజల శ్రమదానం రూపంలో యిచ్చారు.

సభకు జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడు అధ్యక్షతి వహించారు. కుమారి మోతే వేదకుమారి (ఎం. పి.) పతాకావిష్కరణ చేశారు. శ్రీ నిడమర్తి విశ్వేశ్వరరావు సన్మానపత్రం సమర్పించారు.

లింగాపురంలో చెట్టుకింద యువకుని వింత మరణం

నిజామాబాదలో పోలీసులచే దర్యాప్తు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 1: కామారెడ్డి తాలూకా లింగాపూర్‌లో ఏప్రిల్ 24 వ తేదీన వింత పరిస్థితులలో 25 ఏళ్ళ యువకుని మరణముగూర్చి నిజామాబాద్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరు పురుషులు ఒక స్త్రీ లింగాపూర్ గ్రామం వెళ్ళినట్లు, వారివద్దవున్న రేకుబొమ్మలను అమ్ముకొని నీడకోసము ఒక చెట్టుక్రిందకు చేరినట్టు తెలుస్తోంది. ఆ తరువాత జరిగింది అంతా వింతగా వుంది. ఒక పురుషుడు, స్త్రీ అక్కడనుంచి మాయమయ్యారు. తీవ్రగాయాలతో మూడవ వ్యక్తి శవం అక్కడ పడివుంది. ఇంతవరకు అరెస్టులు ఏమీ జరుగలేదు.

ఆర్. టి. బస్సులో శవం

ఖమ్మం - అనుమకొండ బస్సులో 26 వ తేదీన కనబడిన శవం హనుమకొండలో కొంత సంచలనం కలుగచేసింది.

బస్సు మామూలుగా ఖమ్మం నుండి బయలుదేరింది. కొంతదూరం వెళ్ళిన తరువాత ప్రయాణికుడొకడు చనిపోయినట్లు కనుగొనబడింది. ఒక బంగారపు టుంగరం, రు 102 ల నగదు ఆయన వంటిమీద వున్నాయి.

ఆత్మహత్యా ప్రయత్నం

ఏడుగురు బిడ్డలతల్లి అంకమ్మ(55)ను ప్రమాద స్థితిలో ఉస్మానియా ఆస్పత్రి చేర్చారు. శుక్రవారక నాడు ఈమె ఇబ్రహీం పట్నంలో ఆత్మహత్యకు ప్రయత్నించిందని ఆస్పత్రిలో ఆమె నుంచి మరణ వాజ్మూలమును తీసుకున్నారు.

దేహబాధను భరించలేక ఈమె పదునైన కత్తితో గొంతు కోసుకోవటం కోసం యత్నించినట్లు కనిపిస్తుంది.

అఫ్‌జల్‌గంజ్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ మనోహర్ ఆత్మహత్యా ప్రయత్నం నేరం క్రింద కేసునమోదు చేశారు.

వీధిఆట మోజులో బాలుని మరణం

వీధిఆట మోజువల్ల బాలయ్య (11) అనే బాలునికి నేడు మరణం ప్రాప్తించింది. ఏప్రిల్ 28 వ తేదీన బాలయ్య సికింద్రాబాద్ మార్కెట్ ప్రాంతములో వున్న తన ఇంటికి బడినుంచి వస్తూ వీధిలో కొందరు ఆడుకుంటూ వుండగా వుత్సాహం కలిగితాను కూడా ఆడతానన్నాడు. కాని ఆ ఆటగాళ్ళలో ఒక కుర్రవాడు అందుకు అభ్యంతరం చెప్పాడు. దానిమీద తగాదాఅయింది. ఆ కుర్రవాడు బాలయ్యను పొట్టలో తన్నాడు. బాలయ్యను వెంటనే ఆస్పత్రిలో చేర్చారు. కాని లాభము లేకపోయింది. ఆస్పత్రిలో బాలయ్య మరణించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కుత్బీగుడా ప్రాంతములో సరస్వతీ అనేఆమెకు ఒక టాక్సీవాడు టోకరా కొట్టి రు 850 లు కాజేసి పరారీ అయిపోయినాడు.

గ్రాండుహోటల్ దగ్గర తనకు భూమి వున్నదని, దానిని అమ్మితానని సరస్వతి దగ్గర టాక్సీడ్రయివరు రు 850 లు బజానా పుచ్చుకున్నాడు. మరి తరువాత కనిపించలేదు. సుల్తాన్ బజారు పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ దశరథరెడ్డి ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ఆదాయంపన్ను చట్టం సవరణబిల్లు

న్యూఢిల్లీ, మే 1: ఆదాయంపన్ను చట్టం సవరణబిల్లును సెలక్టు కమిటీ పరిశీలనకు పంపడానికి లోకసభవారు నేడు అమోదించారు. లోకసభ వచ్చే సమావేశం మొదటివారం చివరిరోజుకు నివేదిక అందజేయాలని కూడా సెలక్టు కమిటీని కోరారు.

శ్రామికులు రాజకీయ పక్షాలకు లొంగరాదు

ఆంధ్ర రాజధానిలో మే దినోత్సవ సభ: శ్రీ మహదేవ్‌సింగ్ ప్రభృతుల హితవు

హైదరాబాదు, మే 1: మజ్దూర్ సంఘానికి చెందిన వివిధ కార్మిక సంస్థలు నేడు 'మే దినోత్సవాన్ని' అతివైభవంగా జరుపుతున్నాయి. విద్యుచ్ఛక్తి వాటర్‌వర్క్సు, పి. డబ్ల్యు. డి. వర్క్సుషాపు మొదలయిన అనేక శాఖలకు చెందిన కార్మికులు నినాదాలుచేస్తూ నగర వీధులలో ఊరేగింపులు జరిపారు.

ఊరేగింపులన్నీ సుల్తాన్ బజారులోని రఘునాథ్ బాగ్ వద్ద కలిశాయి.

హిందుమజ్దూర్ సభ అధ్యక్షులు శ్రీ బి. ఎస్. మహదేవసింగ్ బహిరంగ సభకు అధ్యక్షతి వహించారు. ఈ సమావేశంలో మాట్లాడినవారిలో పశ్చిమ జర్మనీ ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ క్లాస్‌వైస్, ఆంధ్రప్రదేశ్ మజ్దూర్ సభ అధ్యక్షులు శ్రీ ఎస్. బి. గిరి, రాష్ట్ర మజ్దూర్ సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ గోవిందాచారి మొదలయిన కార్మిక నాయకులున్నారు.

మంచి వేతనాలకు, మెరుగయిన పని చేయు పరిస్థితులకు జర్మన్ కార్మికులు చేసిన పోరాటాన్ని వివరించి, నేడు వారు తమ తమ స్థాయిలలో సమైక్యతను సాధించి, ట్రేడ్ యూనియన్‌లను వొక ఫెడరేషన్‌గా రూపొందించుకున్నారని శ్రీ క్లాస్‌వైస్ అన్నారు.

జర్మన్ ట్రేడ్ యూనియన్లు వొక గృహనిర్మాణ సంస్థను ఏర్పాటు చేసుకుని, యుద్ధం తరువాతనుంచి వేలకొలది కార్మికులకు సుమారొకలక్ష ఇళ్లను కట్టుకొన్నారని తెలియజేశారు. వయోజనులకొరకు రాత్రిపాఠశాలలుస్థాపించి తరగతులను నిర్వహించారని, అక్కడ విద్య గరపడమేకాక, కార్మికులకు సాంకేతిక శిక్షణకూడా యిస్తారని చెప్పారు. ఈ యూనియన్లు కార్మికుల కొరకు పాటుపడినవారికి ఎన్నికలకు చేయాలనిస్తారని చెప్పారు. 'మే దినోత్సవం'నాడు జర్మన్ కార్మికులు మారణాయుధాల నిషేధం, నిరాయుధీకరణ, ప్రపంచశాంతి, జర్మనీ ఐక్యతకొరకు ప్రదర్శనలు జరుపుతారని శ్రీ క్లాస్‌వైస్ తెలియజేశారు.

భారత కార్మికులకు జర్మనీ కార్మికుల తరపున అభినందనలు అందజేస్తూ అధిక వేతనాలకు, ఆర్థికసంస్థ జేయాలనీ ఇక్కడి కార్మికులుచేసే పోరాటం ఫలప్రదం కాగలదని ఆశిస్తున్నామని శ్రీ క్లాస్‌వైస్ అన్నారు.

శ్రీ మహదేవ్ సింగ్ మాట్లాడుతూ ప్రపంచ కార్మికులలో కమ్యూనిస్టు వర్గం, పాశ్చాత్య పక్షం, స్వతంత్రులనే మూడు వర్గాలున్నాయని చెప్పారు. వీటిలో మూడవవర్గం మాత్రమే కార్మికులను సరియైన పంథాలలో నడిపించి కార్మికులను రాజకీయపక్షాల కౌగిలోంచి విడదీయగలదని చెప్పారు. కార్మికుల పంథేమునికి తోడ్పడగలదిఇదొక్కటేనని, 'ప్రపంచ కార్మికులందరూ వొకటే' అనే నిజమయిన నినాదాన్ని అందిస్తోందని శ్రీ మహదేవసింగ్ నొక్కివక్కాణించారు.

భారత భూభాగాన్ని ఆక్రమించుకు కూర్చున్న చైనీయులను వెళ్ళగొట్టేందుకు ప్రభుత్వం సత్వరచర్యలు తీసుకుంటట్లుగా కార్మికులు చేయాలని శ్రీ సింగ్ విజ్ఞప్తిచేశారు.

కేంద్రప్రభుత్వోద్యోగుల సమ్మె భారత్ కార్మికోద్యమ చరిత్రలో అపూర్వకార్యమని, అంతపెద్ద ఎత్తున జరిపిన సమ్మెఇదొక్కటేనని, కాని అది పూర్తిగా విజయవంతమవలేదని శ్రీ సింగ్ తెలియజేశారు. అయినప్పటికీ భవిష్యత్తులో కార్మికోద్యమాలకు బలాన్ని వ్యాగలదని తాను నమ్ముతున్నానని శ్రీ సింగ్ అన్నారు.

ప్రభుత్వోద్యోగులు సమ్మె చేయకుండా, ట్రేడ్ యూనియన్లలోకి రాజకీయ వాయకులు ప్రవేశించకుండా ప్రభుత్వం శాసనం ప్రవేశపెట్టదలచుకున్నందుకు శ్రీ సింగ్ తీవ్రంగా విమర్శించారు. కార్మికులందరూ సమైక్యంగా ఈచర్యలను నిరసించాలని, ఇవి కార్మికోద్యమాన్ని బలహీనపరుస్తాయని శ్రీ సింగ్ వివరించారు.

శ్రీ ఎస్. బి. గిరి మాట్లాడుతూ, టక్కెర పరిశ్రమ వేతన సంఘనిఘాట్సల గురించి తాము మేనేజ్‌మెంటుతో సంప్రదిస్తామని, అవి విఫలమయితే సమ్మె జరుగుతుందని చెప్పారు.

కృష్ణాబరాజ్ బంజర్లవేలంద్వారా హరిజనులకు ఆర్థిక సహాయం

మంత్రివర్గ నిర్ణయం: మొత్తం 23 వేల ఎకరాలు లభ్యం

ఋణాలు, గ్రాంట్లరూపంలో ఇచ్చేందుకు కోటిరూపాయలు కేటాయింపు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మే 1: కృష్ణాబరాజ్ పథకముక్రింది బంజరుభూములను వేలం వేయాలని, తద్వారా వచ్చే మొత్తంలోంచి కోటిరూపాయలను అప్పులు ఇవ్వటంద్వారా హరిజనులకు సహాయంచేయాలని నేడు జరిగిన సమావేశములో ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గము నిశ్చయించింది.

భూమి దఖలు విధానము క్రింద భూమిని సాగులోకితీసుకొనివచ్చుటకు లేదా హరిజనులకోసము నివేశన స్థలాలను సేకరించుటకు ఆర్థిక సహాయం ఇవ్వబడుతుందని సమావేశానంతరం ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

భూమివిధానం సంస్కరణ

భూమి విధానమునుకూడా సంస్కరించాలని మంత్రివర్గమువారు నిశ్చయించారు. చవిటి భూములు లేదా అడవులు, తుప్పలువున్న భూములు, నీటి వనరులులేని మెరకభూములు 250 యకరాలకు మించివున్న ఖండాలను సాగుకు లాయకీగా మార్చిన తరువాత సహకార సేద్యము లేక సమిష్టి సేద్యమునకు ప్రభుత్వము వదలదలచారు.

రాష్ట్రంలో 1½ లక్షల యకరాల బంజరులలో ఈరకము భూమి 1 లక్ష 80 వేల యకరాలవరకు వుంటుంది.

మూసీ ప్రాజక్టుక్రింద భూముల అభివృద్ధికి అప్పులిచ్చేందుకుగాను హైదరాబాద్ కేంద్రభూమి తనఖా బ్యాంకుకు రిజర్వు బ్యాంకు ఇచ్చే అప్పులకు హామీ వుండాలని కూడా మంత్రివర్గము నిశ్చయించింది.

పారు బకాయిలను ఎత్తివేసి రిజర్వు బ్యాంకునుండి ఆర్థికసహాయం పొందుటకు వీలుగా కొన్ని జిల్లా సహకార బ్యాంకులకు గ్రాంట్లను మంత్రివర్గము మంజూరు చేసింది.

హైదరాబాద్ జిల్లా పశ్చిమ కారబ్యాంకుకు రు 48 వేలు, కరీంనగర్ 95 వేలు, నల్గొండ 75 వేలు, మెదక్ రు 2 లక్షలు, అదిలాబాద్ రు 1 లక్ష, భువనగిరి రు 50 వేలు, వరంగల్లు రు 1,55,000 లు; ఖమ్మం రు 8 వేలు, మహబూబ్‌నగర్ రు 1,55,000 లు నిజామాబాద్ రు. 20 వేలు, కడపబ్యాంకుకు రు. 8 లక్షల 25 వేలు ఇస్తారు.

తోళ్ళ పరిశ్రమకు తాత్కాలిక మండలి

హైదరాబాద్, మే 1: రాష్ట్రంలోని తోళ్ళ పరిశ్రమను అభివృద్ధి చేయుటకుగాను ఒక తాత్కాలిక మండలిని ఏర్పాటు చేయాలని కూడా మంత్రివర్గము నేటి సమావేశములో నిశ్చయించింది.

ప్రాజక్టుక్రింద భూమి దఖలు నిబంధనలు

ప్రాజక్టులక్రింది భూముల దఖలుకు సంబంధించి ఆంధ్రప్రాంతములో అమలులో వున్న నిబంధనలను తెలంగాణాకు కూడా వర్తింపజేయాలని మంత్రివర్గము నిశ్చయించింది.

ఈ నిబంధనక్రింద ప్రాజక్టు క్రింద భూములను బజారుధరకు విక్రయిస్తారు. ఇందు ప్రభుత్వానికి 20 వార్షిక వాయిదాలమీద చెల్లించవలసివుంటుంది. అయితే దీనికి ఒక పరిధి ఉంది. ప్రాజక్టుకు కాలవనివచ్చి ఈ భూములను తీసుకుంటే ప్రభుత్వము వారికి వారు తమకు ఎంత చెల్లించారో అంత మొత్తమును ఇస్తారు.

బాలెట్ పత్రంపై పార్టీ వివరాలు

ఎన్నికల కమిషన్ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 1: ఈ సారి సాధారణ ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థుల పార్టీ సంబంధము బాలెట్ పత్రముమీద చూపించ నవసరంలేదని ఎన్నికల కమిషన్‌వారు నిశ్చయించారు.

శ్రీ ఎస్. యస్. దాసు ప్రశ్నకు సమాధానము ఇస్తూ న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ హజారీ నవిన్ ఈ విషయం తెలియజేశారు.

లోక్ సభలోని వివిధ రాజకీయపక్షాల ప్రతినిధులతోను ఎన్నికల కమిషన్‌వారు సంప్రదించారని ఉపమంత్రి చెప్పారు.

నెల్లూరుజిల్లా గ్రామాధికార్ల సత్యాగ్రహ సన్నాహం

నెల్లూరు, ఆత్మకూరు, రాపూరు తాలూకాల్లో 200 మంది నిర్ణయం

నెల్లూరు, ఏప్రిల్ 30: నెల్లూరు, ఆత్మకూరు, రాపూరు తాలూకాల గ్రామాధికారులు సుమారు 200 మంది సత్యాగ్రహం చేయాలని నేడిచ్చట సమావేశమై తీర్మానించుకున్నారు.

మే ఒకటవతేదీన ఈ రసాల్ డబ్బు కట్టకట్టనివుంది. ఈ సొమ్ము చెల్లించి చేయాలనుకున్నారు. రెండవతేదీనుంచి జరూబంది ప్రారంభం కొనున్నది.

జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు, శాసన సభ్యుడు శ్రీ ఆనెం సంజీవరెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షతి వహించారు. గ్రామాధికారులకు వంశ పారంపర్యపు హక్కులు వుండాలని, లోపరుగడివిజను సుమస్థాలతో సమానజీతం ఇవ్వాలన్న తమ కోర్కెలను పునరుద్ఘాటన చేశారు. వీనికి ప్రభుత్వంనుంచి సమాధానం రానందున రేపటినుంచి సత్యాగ్రహం ప్రారంభించగలరు. గ్రామాధికారులు తమదైనందిన వ్యవహారాలలో పైఅధికారులతో సహకరించరాదని నిశ్చయించుకున్నారు.

ఈ సమావేశానికి శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి, శ్రీ గాదిరాజు సింహాద్రిరావు, జిల్లాపరిషత్తు ఉపాధ్యక్షుడు, గ్రామాధికారులసంఘ కార్యదర్శి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పొదలకూరు జమునా సినిమాహాలులో 28 వ తేదీన శ్రీ జి. సి. కొండయ్య అధ్యక్షుతను రాపూరు, ఆత్మకూరుతాలూకాల గ్రామోద్యోగుల సంయుక్తమహాసభ జరిగింది. గుంటూరుజిల్లా గ్రామాధికారులసంఘ కార్యదర్శి శ్రీ ఎ. వి. యస్. రావు సభను ప్రారంభించారు. శ్రీయుతులు వల్లూరు దశరథరామయ్య, పి. వి. సుబ్బారావు, యం. సుబ్బారావు ప్రసంగించారు.

న్యాయమైన తమ హక్కులకోసం పోరాడాలని, రాయలసీమ గ్రామోద్యోగుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించాలని ఈసభలో తీర్మానించారు. (స్వ. వి.)

సింహళ భారతీయుల సమస్య

రాజ్యసభలో శ్రీ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, మే 1: సింహళంలో నివసిస్తున్న భారతజాతికి సంబంధించిన వ్యక్తుల సమస్యను గురించి నిర్విఘ్నమైన చర్యనుగాని ప్రభుత్వము తీసుకోనలేదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ రాజ్యసభలో శ్రీ నిరంజన్ సింగ్‌కు తెలియజేశారు.

సింహళములో ఈరకము జనము పదిలక్షలమంది దాకా వున్నారు. వీరు అటు సింహళీయులు కోరు ఇటు భారత పౌరులుకారు. వీరికి ఏ పౌరసత్వములేదు.

ఈ రకమైన పౌరసత్వ రహితులను గురించిన నివేదిక లేమైనా అందుతున్నాయా యని శ్రీ అనినాథ లింగము చెట్టియార్ ప్రశ్నించారు.

ప్రధాన మంత్రి ఇట్లా సమాధానము చెప్పారు: భారత హైకమిషనరునుంచి నివేదికలు అందుతూనే వున్నాయి. అయితే ఈ రకము జనాన్నిగురించి నివేదించవలసిన అవసరం హైకమిషనర్‌కు లేదు. కారణం వీరుభారతీయులు కారు.

రామేశ్వరి నెహ్రూకు లెనిన్ బహుమతి

మాస్కో, ఏప్రిల్ 30: ఆఫ్రో-ఆసియా సమైక్యతకు ఏర్పాటు చేయబడిన భారత సంఘాధ్యక్షురాలు, శ్రీమతి రామేశ్వరి నెహ్రూ, 1960 లో లెనిన్ శాంతి బహుమతులు పొందిన ఏడుగురిలో ఒకరని నేడు రష్యా వార్తా సంస్థ టాస్ వెల్లడిచేసింది.

క్యూబాప్రధాని డా. కాస్ట్రో, గినీ అధ్యక్షుడు, శ్రీ సెకౌ టూరేలకు కూడా లెనిన్ శాంతిబహుమతులు లభించాయి. లెనిన్ శాంతి బహుమతిక్రింద ఒక మెడల్, డిప్లామా, 100,000 రూబుళ్ళు, యివ్వబడతాయి.

శ్రీమతి రామేశ్వరి నెహ్రూ, ప్రపంచ నిరాయుధీకరణ లక్ష్యానికి తీవ్రంగా కృషి చేసినందువల్ల వారికీ బహుమతి లభించినట్టు టాస్ పేర్కొన్నది. ప్రజలస్వేచ్ఛ, స్వాతంత్ర్య పోరాటానికి ఆత్మార్పణ గావించినందుకు డా. కాస్ట్రోకు బహుమతి లభించింది.

బాలలసభలో పెద్దలు

ఏమని సంబోధించాలో తెలియదని నెహ్రూ

లక్నో, ఏప్రిల్ 30: నేడిచట భారత ప్రధాని, శ్రీ నెహ్రూ బాలల సమావేశం, అఖిలభారత బాలకంజరి సమావేశానికి ప్రారంభోత్సవంజరిపారు. సమావేశంలో బాలలు బహు కొద్దిమంది మాత్రమే వున్నారని, పెద్దవారే ఎక్కువమంది వున్నారని ప్రధాని పేర్కొన్నారు.

సభలో ఎక్కువమంది బాలలు, ఎక్కువమంది పెద్దలు బహుశా పిల్లల క్షేమంలో శ్రద్ధవహించేవారువుండటంచే సభ సేమని సంబోధించాలో తమకు తెలియటం లేదని ప్రధానివల్లడించేశారు. ఏమైనప్పటికీ వారు సభికులను బాలల ప్రతినిధులు అని సంబోధించారు.

లావోస్ సమస్య:

బ్రిటన్ రష్యాలకు 'అజ్ఞాయిపి సంఘం' నివేదిక సిద్ధం

సహాధ్యక్షదేశాల ఆదేశాలకై 'సంఘం' నిరీక్షణ: శ్రీ సేన్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 1: లావోస్ సమస్యా పరిష్కారానికి సంబంధించిన అంతర్జాతీయ అజ్ఞాయిపి సంఘం నేటి ఉదయం 10-30 కు సమావేశమై (జెనీవా సమావేశ) సహాధ్యక్ష దేశాలైన బ్రిటన్, రష్యాలకు పంపవలసిన నివేదికపాఠాన్ని ఏకగ్రీవంగా ధృవపరచింది.

నేటి సమావేశం విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యాలయంలో జరిగింది.

నేడే నివేదిక పాఠము సహాధ్యక్ష దేశాల పరిశీలనలో వుంటుందని భావించారు.

జెనీవా సమావేశం సహాధ్యక్ష దేశాలైన బ్రిటన్, రష్యాలు అంతర్జాతీయ అజ్ఞాయిపి సంఘానికి నిర్ణయించవలసిన "నిధులు - పనుల" సూచీలు నివేదికలో వుంటవి. "నివేదిక అందిన తరువాత బ్రిటన్, రష్యాలు తమకిచ్చే ఎలాంటి ఆదేశాలైనా నిర్వహించేందుకు అజ్ఞాయిపీ సంఘం యిప్పుడు సిద్ధంగావుంది" అని సమావేశానంతరం పకటించారు.

అంతర్జాతీయ అజ్ఞాయిపీ సంఘాధ్యక్షుడు శ్రీ యస్. సేన్ పత్రికా విలేఖరులతో యిలా అన్నారు. "ఢిల్లీలో అంతర్జాతీయ అజ్ఞాయిపీ సంఘం మళ్ళీ సమావేశం కానవసరం లేదు.

పెరందు దేశాలు ఆదేశిస్తే, 'సంఘం' లావోస్‌కు వెళ్లవచ్చు. అంతర్జాతీయ అజ్ఞాయిపీ సంఘం తీసుకోవాల్సిన చర్య, పరిశీలనాంశాలనుగూర్చి నిర్ణయించవలసింది బ్రిటన్, రష్యా ప్రభుత్వాలు.

అంతర్జాతీయ అజ్ఞాయిపీ సంఘానికి చెందిన సైనిక ఉపసంఘం, లావోస్‌లో తాను చేయవలసిన పనికి సంబంధించిన వివరాలు, ఇతర అనుబంధ సమస్యల పరిశీలించేందుకు చర్చలు జరుపుతున్నది.

కంటిపొరలకు నాటు వైద్యం

నిషేధిస్తూ శాసనం చేయాలని నిర్ణయం

హైదరాబాద్, మే 1: అర్హతలు లేనివారు కంటిపొరలను తీయుటను నిషేధించుటకు వీలుగా శాసనము చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిశ్చయించింది.

నేడు జరిగిన మంత్రివర్గ సమావేశములో ఈ నిర్ణయం జరిగింది.

అనుభవము, అర్హతలు లేని వారు కంటి పొరలను తీయటం నిరోధించటం అవసరమని ప్రభుత్వము భావించినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.



హైదరాబాద్ అభివృద్ధి కృషి

కొత్త కమీషనర్‌గా లోకనాథన్ నియామకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 29: గామ్రా రాజధాని వదోదాకు తగినట్లుగా హైదరాబాద్‌ను ప్రభుత్వమువారు అభివృద్ధి చేయదలచారు.

ఇందునిమిత్తము ప్రభుత్వ స్థానిక స్వపరిపాలనా శాఖలో సీనియర్ డిప్యూటీ కార్యదర్శిగా వుంటున్న శ్రీ పి. ఎస్. లోకనాథన్‌ను హైదరాబాద్ కార్పొరేషన్‌కు కొత్త కమిషనర్‌గా నియమించారు. వీరు ఒకటి రెండు రోజులలో ఛార్జీ తీసుకుంటున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఈ విషయాన్ని వల్లడిస్తూ అనుభవముగల ఈ ఉద్యోగి అజమాయిషీ క్రింద పౌరులకు ఇతోధికముగా సౌకర్యములు లభించగలవని ఆశిస్తున్నారు.

ఈ సందర్భములో విజయవాడలో పట్టణాన్ని తీర్చిదిద్ది, అక్కడ పౌరులకు సౌకర్యాలు కల్పించుటకు ప్రత్యేకోద్యోగి శ్రీ అజిత్ సింగ్ చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి ప్రశంసించారు. అందులో ముఖ్యముగా మురికి వాడలను నిర్మూలించి పేదవారికి నివాసాలు ఏర్పాటు చేసి శ్రీ అజిత్ సింగ్ పౌరుల అభిమానమును సంపాదించారని చెప్పారు.

గుంటూరులో మురికివాడ అభివృద్ధి

ఇజ్రేల్ పేటలో కాలనీకి కలెక్టర్ శంకుస్థాపన

గుంటూరు, ఏప్రిల్ 29: ఇజ్రయిల్ పేటలో మురికివాడ నిర్మూలనా కార్యక్రమమును ప్రారంభిస్తూ అతి దారుణమైన మరో అయిదుయకరాల స్థలమును సేకరించవలసిందిగా కలెక్టర్ శ్రీ జి. వి. యస్. మూర్తి పురపాలక సంఘాన్ని కోరారు. ఈ కార్యక్రమం క్రింద యు-75 ల స్థలంలో 1 లక్షా 89 వేలలో 290 ఇళ్లను నిర్మించవలసివారు.

నవీన సౌకర్యాలను కల్పించుకొని పరిపక్వముగా వుంచుకోవలసిందిగా ఈ వాడలో వుండబోయే వారికి కలెక్టరు విజ్ఞప్తిచేశారు.

1951 లో 2700 ఆక్రమణలు వున్నాయని తానని తొలగించే నిమిత్తము పురపాలకసంఘము పాత గుంటూరు, ఇజ్రయిల్ పేటలలో 4 లక్షల 60 వేలఖర్చు అయ్యే పథకమును తయారుచేసి వున్నారని టవున్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ బి. ప్రసాదరావు చెప్పారు. ఇక్కడ స్థలము కేటాయించి ప్రతి ఒకరికి [illegible] రు 150 ల విలువగల భవన నిర్మాణ [illegible] కరాలను సరఫరాచేస్తారని అన్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ మేడూరు నాగేశ్వరరావు పథకపు అధ్యక్షత వహించారు.

ఆక్రమణదార్ల సంఖ్య ఈ పాటికి పదివేలవరకు పెరిగి వుంటుందని అందువలన మురికివాడల నిర్మూలనా పథకాలు అనేకము అమలు జరుపవలసిన అవసరం చాలావుందని శ్రీ నాగేశ్వరరావు చెప్పారు.

పురపాలక సంఘం ప్రత్యేకోద్యోగి శ్రీ జి. నరసింహస్వామి వందనసమర్పణ చేశారు.

సికింద్రాబాద్ స్టేషన్ వద బస్సు స్థలాలు

కేంద్ర రైల్వే అనుమతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రి 29: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆవరణలో బస్సుప్రయాణీకుల షెడ్డులను నిర్మించుటకు రోడ్డు రవాణాసంస్థ వారికి కేంద్ర రైల్వేల జనరల్ మేనేజరు అనుమతి ఇచ్చారు.

పార్లమెంటుసభ్యుడు శ్రీ టి. బి. విఠల్ రావు ఈ విషయాన్ని రైల్వేల మంత్రివరకు తీసుకొని వెళ్లారు.

రైల్వేలమంత్రితో పుత్తిర ప్రత్యుత్తరాలు వ్యక్తిగతముగా నిన్న పనులు జరిగినతరువాతగాని రైల్వే అధికారుల నుండి ఈ అనుమతి లభించలేదు.

సమితి సంఘాలకు భారత్ ఎన్నిక

ఐక్యరాజ్యసమితి, ఏప్రిల్ 28:— మానవస్వత్వాల సంఘానికి, జనాభా సంఘానికి, సమితి శిశువిధి పాలకవర్గానికి సభ్యురాలుగా భారతదేశం తిరిగి ఎన్నికైంది.

ఈసారి సమితి సర్వప్రతినిధి సమావేశం సందర్భంలో, ఆర్థిక, సాంఘిక వ్యవహారాల మండలి సభ్యత్వానికి కూడా తను పోటీ చేయదలచినట్లు భారతదేశం తెలియపరచింది.

ప్రస్తుతం మానవస్వత్వాల సంఘానికి, సమితిలో భారతదేశపు శాశ్వత ప్రతినిధి శ్రీ ఝా అధ్యక్షుడుగా ఉన్నారు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, 57 Thambu Chetty Street Madras-1, Editor: S. Sambhu Prasad: Phone: Madras 23544 & 21747, Hyderabad 8702.

ఇటీవల దలైలామా ప్రధాని నెహ్రూను దర్శించినప్పటి చిత్రం.

వారంరోజుల్లో ఎన్నికలు ముగింపు

సాధ్యాసాధ్యాలు గురించి ఎన్నికాధికార్ల చర్చ

నైనిటాల్, ఏప్రిల్ 29: నేడు, నైనిటాల్‌లోని ఎన్నికల ముఖ్యాధికారుల సమావేశంలో, రానున్న సర్వ ఎన్నికల నిర్వహణలోని ముఖ్యాంశాలన్నీ చర్చింపబడ్డాయి. దేశమంతటా ఒకేసారి ఎన్నికలు జరిపి, వారంలోపుగా ముగించే అవకాశాన్ని వివరంగా ఎన్నికాధికారులు పరిశీలించారు.

పోలీసు బందోబస్తు, రవాణా ఇబ్బందులు ముందైనవాటిని దృష్టిలో వుంచుకుని, తమ రాష్ట్రాలలో ఎన్నికలు పూర్తిగా ఒకవారం జరుపబడాలని, రోజువిడిచి రోజు చొప్పున నాలుగు రోజుల్లో ఏర్పాటుచేయాలని ఏడు రాష్ట్రాల ఎన్నికాధికారులు సూచించారు. మరోరాష్ట్రాలలో రోజు విడచి రోజు చొప్పున మూడురోజులు ఎన్నికలు జరుపటం ఆచరణయోగ్యంగా వుంటుందని భావించారు. పంజాబ్ ఒకరోజులోనే ఎన్నికలు పూర్తి చేయటానికి పథకం వేస్తున్నది.

పార్లమెంటు, శాసనసభల ఎన్నికలు ఒకేసారి జరిపే పద్ధతిని కూడా సమావేశంలో చర్చించారు. రెండు ఎన్నికల బాలెట్ పెట్టెలను పోటు పేసే వారికి ఒకేసారి యిస్తారని. వాటిపై గుర్తుపెట్టాక, ఒక బాలెట్ పెట్టెలో పడేయ్యాలని, ఎన్నికల సంఘం ఇది [illegible] ఉందని సమావేశం భావించింది. ఒరిస్సా ఎన్నికల్లో, ఈ పద్ధతిని ఛత్రిపూర్ పార్లమెంటు నియోజకవర్గంలో ప్రయోగించనున్నారు. ఫలితం చూసుకున్నాక, ఈ విషయంలో స్థిర నిశ్చయం తీసుకోబడుతుంది.

బాలెట్ కాగితాల ముద్రణ, దూర ప్రాంతాలలో, వెనుకబడిన ప్రాంతాలలో పాత బాలెట్ పద్ధతిని కొనసాగించటం, ఎన్నికల ఫలితాలు స్వల్ప కాలంలో ప్రకటించటం తిదితర విషయాలపై వివరంగా చర్చింపబడింది. సమావేశం రేపుమధ్యాహ్నానికు ముగుస్తుంది.

అఖిల భారత చేనేత మండలి

ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 30: ఇటీవల పునర్నిర్మాణము జరిగినప్పుడు ఈ క్రింది వారిని ఆంధ్రప్రదేశ్ తరపున అఖిల భారత చేనేతమండలి సభ్యులుగా నియమించారు.

వారు: శ్రీయుతులు యం. సోమప్ప (అఖిలభారత ఛాప్రిక్స్ విక్రయసంఘం అధ్యక్షుడు) ఆంధ్రరాష్ట్ర చేనేత సంఘం అధ్యక్షుడు కె. బసవరాజు, హైదరాబాద్ చేనేత కేంద్ర సహకార సంఘం అధ్యక్షుడు శ్రీ విఠల్ రావు, పవార్ వున్ని నేత కేంద్ర సహకార సంఘం తాలూకు శ్రీ దర్గా దుర్గయ్య, చేనేత మగ్గాల డైరక్టరు.

ఆర్థిక సహాయసంఘంలో ఆంధ్రకు స్థానం

నేతవారికి ఆర్థిక సహాయం సమకూర్చుటకు రిజర్వ్ బ్యాంకు ఏర్పాటు చేసిన తాత్కాలిక సంఘంలో ఆంధ్ర ప్రదేశ్ చేనేతమగ్గాల డైరక్టరు శ్రీ యం. వి. గోపాలరావును సభ్యుడుగా నియమించారు. ఈ సంఘంలో దక్షిణాదికంతకు ఈయన ఒక్కడే సభ్యులుగా వుంటున్నారు.

'లక్ష్మణ్ బాపూజీ' పారిశ్రామికవాడ

గుంటూరు, ఏప్రిల్ 29: ఇక్కడ ప్రారంభించిన ప్రయివేటుపారిశ్రామికవాడకు లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణబాపూజీ పేరు పెట్టినట్లు పారిశ్రామికవాడలసంఘం కార్యదర్శి శ్రీ పి. ఎస్. వెంకటేశ్వరరావు నేడు వెల్లడించారు.

విశ్వకిరణ పరిశోధన

హైదరాబాదులో బెలూన్ల ప్రయోగాల పూర్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 29: అంతరిక్షములో విశ్వ కిరణాల పరిశోధనకు రెండు నెలల క్రిందట ప్రారంభమైన భారత్-అమెరికా సమష్టి ప్రయోగాలు ముగిశాయి.

ఉదయం హైడ్రోజన్‌తో నింపిన పెద్ద బెలూన్‌ను లేనంపేట విమానాశ్రయంనుండి 16 మైళ్ళఎత్తుకుపంపివేశారు. ఇంతవరకు 89 పరుసలు ప్రయోగం జరిగింది. ఈసారి ఒకటన్ను బరువుగల శాస్త్రీయ పరికరాలు, విశ్వ కిరణ ద్రావక మిశ్రాలు వున్నాయి. పరిశోధన కార్యకర్తలు బెలూన్ ఎగిరి 85 వేల అడుగుల ఎత్తుకు వెళ్ళేవరకు దాని మార్గాన్ని అనుసరించారు. మధ్యాహ్నం పైనుంచి విమానంలోను, క్రిందనుంచి కార్యకర్తలు బెలూన్‌ను అనుసరించారు. బెలూన్‌ను నందమైళ్ళలో క్రిందకు దింపారు.

ఈ ప్రయోగాలలో ఒకసారి పరికరాలు బస్తర్ గ్రామాల్లో దిగినప్పుడు గిరిజనులు కొన్నింటిని ధ్వంసం చేశారు. మిగిలిన వానిని కార్యకర్తలు స్వాధీనము చేసుకొని తీసుకొని రాగలిగారు.

ఈ ప్రయోగాల వలన భౌగోళిక శక్తి, విశ్వ కిరణ ప్రసారాలకు సంబంధించి అమూల్యమైన జ్ఞానాన్ని లభించగలదని ఆశిస్తున్నట్లు శ్రీ యం. జి. కె. మీనన్ చెప్పారు. హైదరాబాద్ పైనవున్న వాతావరణ పరిస్థితులను గూర్చి లభించిన సమాచారం కూడా ఉపయోగకరముగా వుండవచ్చని ఆయన అన్నారు.

హెల్త్ ఇన్‌స్పెక్టర్ల పరీక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 28: పూర్వ హైదరాబాదురాష్ట్రనియమావళి, పాత్యప్రణాళిక ననుసరించి లోగడ పరీక్షకు కూర్చుని తప్పిన అభ్యర్థులు, 1961 జూన్‌లో జరుగనున్న దీని అనుబంధ పరీక్షకు హాజరవడానికి దరఖాస్తులు పంపుకోవచ్చు.

రాష్ట్ర ఆరోగ్యవిద్య బ్యూరోలో యీ పరీక్ష జరుగుతుంది. దరఖాస్తులతో పాటు అవసరమైన సలహాలను జతపరచి, హైదరాబాదు 20, చిక్కడపల్లిలోని రాష్ట్ర ఆరోగ్య విద్య బ్యూరోకు 1961 మే 25 వ తేదీ సాయంత్రం 5 గం.ల వరకు పంపించాలి.

కార్పొరేషన్‌కు కొత్త భవనాలు

11 ఎకరాల స్థలం కోసం ప్రభుత్వానికి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 29: కార్పొరేషన్ కార్యాలయాలకు భవనములను నిర్మించే నిమిత్తము కనీసం 11 యకరాల స్థలముమ ఇప్పించవలసిందిగా హైదరాబాద్ కార్పొరేషన్ మేయర్ శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు.

మేయరు ఈ అభ్యర్థనను ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యకు చేశారు.

ఈస్థలము మిట్టపల్లాలుగా వుంటుందని ముఖ్యమంత్రి అనగా తాము దానిని కొత్తరకముగా భవనాలను కట్టి పద్ధతినియోగము చేసుకుంటామని మేయరు చెప్పినట్లు తెలుస్తోంది. స్థలం ఇవ్వటానికి తమకు అభ్యంతరంలేదని చెప్పినట్లు తెలుస్తోంది.

హైదరాబాద్, సికింద్రాబాద్‌ల మధ్యవున్న పల్లపుప్రాంతాన్ని జాతీయ పుష్పాన్యవనముగా మార్చదలచినట్లు కార్పొరేషన్ తమకు తెలియజేశారని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

గ్రామాల్లో నిరుద్యోగ నివారణ

కేంద్రంచే 6 లక్షలు కేటాయింపు

హైదరాబాదు, ఏప్రిల్ 29: గ్రామప్రాంతాలలో నిరుద్యోగులకు, చాలీచాలని ఉద్యోగము గలవారికి అనుబంధ వృత్తులు కల్పించుటకు ఉద్దేశించిన ప్రయోగాత్మక పథకాలకుగాను భారత ప్రభుత్వమువారు 6 లక్షల రూపాయలు మంజూరు చేశారు.

ఈ పథకమును 1960-61, 1961-62 రెండు సంవత్సరాలకు మంజూరైంది. ఒక్కొక్క ప్రాజక్టుకు రెండు సంవత్సరాలకు రెండు లక్షల చొప్పున ఇస్తారు.

వివిధరాష్ట్రాలలోను కేంద్ర ప్రభుత్వము 25 నమూనాల పథకాలనుఅమలు జరుపదలచారు. ఆంధ్రప్రదేశ్ లో మూడు ప్రాజక్టులను ఇబ్రహీంపట్నం పంచాయతీ సమితి బ్లాకు, హైదరాబాద్, కర్నూలుజిల్లా ఆలుకోటలుబ్లాకు కృష్ణాజిల్లా గన్నవరం బ్లాకులకు కేటాయించారు.

1960-61 లో రాష్ట్ర ప్రభుత్వము ఒక్కొక్క ప్రాజక్టుకు రు 25 వేలు మంజూరు చేశారు.

మనిషి తలకన్నా పురుగుతలే గొప్పది

అమెరికన్ శాస్త్రజ్ఞుని పరిశోధన

వాషింగ్టన్, ఏప్రిల్ 30: పురుగుతల నిర్మాణం మానవుడు, తదితర జంతువుల తలల నిర్మాణంకన్నా కొన్ని అంశాల దృష్ట్యా ఉన్నతమైనదని మానవుడు, ఏనుగు వెంటలన వెన్నెముకకల జంతువులకన్నా ఎక్కువపనులను ఎక్కువ మార్గాలలో చేయగల శక్తిసామర్థ్యాలు దానికున్నాయని యీ సమస్యను చిరకాలం తరచిచూచిన స్మిత్ సానియన్ విద్యాసంస్థ పరిశోధకుడు డా॥ ఆర్. ఇ. స్నాడ్‌గ్రాస్ నిర్ధారించారు.

పురుగుతల నిర్మాణం మానవుడి తలకన్నా చాలా ఉన్నతప్రమాణంలో ఉన్నదని వారు తమ నివేదికలో పేర్కొన్నారు. దానితలలో వున్న కళ్ళు తదితర అవయవాలద్వారా అది చూడగలదు, వాసన, స్పర్శ, ఒక్కొక్కసారి ధ్వనినికూడా తెలుసుకోగలదు. దాని ఆహారఅవయవాలు మానవుడికన్న ఉత్తమంగా వున్నాయి. పురుగు ఆ అవయవాలలో కొరకడం, నమలటం, పాడవటం, కీల్చడంలాంటి పనులను తేలిగ్గా చేస్తుంది. మనిషి, తదితర వెన్నెముకగల జంతువులకు కొరకటానికి నమలటానికి దంతాలున్నాయి. నాకటానికి, చప్పరించటానికి నాలుకవుంది. వాటితో మనిషి, జంతువులు ఒకేపద్ధతిలోనే ఆహారాన్ని తీసుకోవాల్సి వున్నదని డా॥ స్నాడ్‌గ్రాస్ తెల్పారు.

అదేగాక మనిషి, తదితర వెన్నెముకగల జంతువులు ఆహారాన్ని రుచిచూడాలంటే నోట్లో వేసుకోవాలి. కాని పురుగులోని రుచితెలిపే ఇంద్రియాలు నోటిబయట వున్నాయి. కొన్ని పురుగుల్లో అవికాళ్ళ మీదఏర్పాటైవున్నాయి. ఈ అవకాశంతో పురుగు ఆహారాన్ని నోట్లో వేసుకు నేముందు కావల్సిన ఆహారం ఎంచుకోగలదు.

తలనిర్మాణంలోని తేడావల్ల మనకు లేని లాభాలు పురుగుకున్నాయని వారు తమనివేదిక ముగించారు.

యువజన సంస్థ ఐక్యతకు కృషి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 27: భారత్ యువకసమాజ్ ఆంధ్రశాఖ జాన్ మధ్యలో ఇక్కడ ఐక్యతా మహాసభ ఏర్పాటు చేస్తుంది. దీని ఆశయం జాతీయ యువజన సంస్థలను ఐక్యపరచడమే. ప్రదేశ్ స్థాయిలో వారికార్యకలాపాలను సమన్వయపరచడం గురించి చర్చిస్తారు.

ద్వితీయ ఆంధ్రప్రదేశ్ యువజనోత్సవాలు గుంటూరులో ఆగస్టులో జరపాలని నిశ్చయించారు.

ప్రదేశ్ యువజన బలహీనమండలిని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, మంత్రి శ్రీ పి. రంగారెడ్డి, శ్రీ రాజా యస్. వి. జగన్నాథరావు, శ్రీ డి. యస్. రెడ్డి, లతో ఏర్పరచారు.

మార్గదర్శక సమితిని కూడా దీనవారితో ఏర్పరచారు.

మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, మంత్రి శ్రీ యం. నరసింగరావు, శ్రీ కె. సుబ్బారావు, కాకాని వెంకటరత్నం, మూగంటి భాస్కరీదు, గోపాలరావు ఎక్బోటి, వాసుదేవనాయుడు (ఖాదీ సమితి కార్యదర్శి) యస్. శ్రీదేవి (ప్రిన్సిపాలు-మహిళా కళాశాల) ఆంధ్రప్రదేశ్ బాలభిక్షు, గ్రేడ్లు కమీషనరు.

ప్రదేశ్ యువక సమాజ్ కార్యదర్శి శ్రీ నారాయణకరణ్ రెడ్డి, ప్రాంతీయ కార్యదర్శులు శ్రీ వి. రాజగోపాలాచారి, శ్రీ ప్రహ్లాద్ అవధాని.

చక్కెర మిల్లులలో వేతనాల సిఫార్సులు

చర్చలకు త్రైపాక్షిక సంఘం సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 30: రాష్ట్ర కార్మికశాఖా మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి త్రైపాక్షిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పంచదార ఫ్యాక్టరీ పాలకవర్గ ప్రతినిధులు, కార్మికులు, ప్రభుత్వ ఉన్నతోద్యోగులు పెందలయినవారు పాల్గొనే ఈ సమావేశంలో పంచదార వేతనసంఘం చేసిన సిఫార్సులు అమలు చేసేవిషయంపై చర్చలు జరుపుతారు!

జవుళి, సిమెంటు పరిశ్రమల వేతన సంఘాలు చేసిన నిర్ణయాలను అమలు పరిచే విషయంపై ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని, ఈ పరిశ్రమల తాలూకు కొన్ని మేనేజిమెంట్లు సిఫార్సులను అమలులో పెట్టారని ప్రభుత్వం తక్కిన వారితో సంప్రదింపులు జరుపుతోందని శ్రీర మచంద్రారెడ్డి వివరించారు.

పాకిస్తాన్ రాజ్యాంగం

నివేదిక తయారు

కరాచి, ఏప్రిల్ 29: పాకిస్తాన్ భవిష్యత్ రాజ్యాంగం స్థూల స్వరూపాన్ని సిఫార్సుచేస్తూ 280 పుటల నివేదికను పాకిస్తాన్ రాజ్యాంగ రచనా సంఘం పూర్తిచేసింది.

నేడు లాహోర్‌లో సంఘ సభ్యులు 10 మంది నివేదికలో సంతకాలు చేశారు. వచ్చేవారం అధ్యక్షుడు శ్రీ ఆయూబ్ ఖాన్‌కు నివేదికను అందజేస్తారు. పాకిస్తాన్ మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ జస్టిస్ మహబుద్దీన్ పై సంఘానికి అధ్యక్షత వహించారు.

రాజ్యాంగ రచనా సంఘం పరిశీలించిన విషయాల్లో ఈ క్రిందివి గూడా వున్నవి.

(1) దేశంలో పార్లమెంటరీ ప్రభుత్వ విధానం క్రమంగా విఫలమవుతూ రాజ్యాంగాన్ని కొట్టివేయడానికి దారి తీయడం.

(2) పార్లమెంటరీ విధానం సరిగా పని చేయకపోవడానికి కారణాలు, దాని స్వభావాన్ని నిర్ణయించటం, తిరిగి ఈ కారణాలు సంభవించకుండా చూడటానికి మంచి మార్గాలు అన్వేషించడం.

(3) ఇస్లామిక్ న్యాయసూత్రాల ప్రాతిపదిగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగావుండేటట్లు పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యాన్ని ఏవిధంగా ప్రవేశపెట్టాల్సిందీ సలహా ఇవ్వటం.

(4) జాతీయ ఐక్యతను పటిష్టం చేసేందుకు, ఇప్పటి అధ్యక్షపాలన క్రింద అమలుజరుపబడుతున్న సాంఘిక ఆర్థిక, రాజకీయ, పరిపాలనా సంస్కరణలద్వారా సుస్థిర ప్రభుత్వం నెలకొల్పడానికి తీసుకోవలసిన చర్యలు సిఫార్సు చేయడంకూడా పైసంఘం కర్తవ్యము.

శ్రీ బదరీలో జరుగు శ్రీరామ మహాక్రతువు సత్సంగ సదస్సు ప్రవేశ మహోత్సవములు చూచి తరించుటకు యాత్ర ఏర్పాటుచేశాము.

శ్రీ కూర్మము - కాశీ - కాశ్మీర్ - బదరీ - పంచద్వారకలతో
సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర
19-5-61 మద్రాసు, 20-5-61 విజయవాడ నుంచి ప్రారంభము
3 వ తరగతి రైలుఛార్జీలు, 2 భోజనములు మనిషి 1 టికి రు. 365/-
1 వ తరగతి ,, ,, ,, రు. 750/-
బదరీ, కాశ్మీర్ చార్జీలు అదనము
1వ తరగతి 10 సీట్లు మాత్రమే గలవు. 1వ తరగతి సీటు 1 కి రు. 100, 3 వ తరగతి సీటు 1 కి రు 50 అడ్వాన్సు పంపి సీట్లు రిజర్వు చేసుకొండి.
వివరములకు:- శ్రీ పార్థసారథి ట్రావెల్ సర్వీసు,
H. O. ట్రిప్లికేన్, మద్రాసు-5. బ్రాంచి: పులిపాటివారివీధి, విజయవాడ-1 తంతి: గుడ్ ప్రింట్. ఫోను: 506

ఉచితం!
సుందరమైన స్త్రీల చేతిరుమాల
కొత్త రెక్సోనా
ప్రతీ 4 బిళ్లల ప్యాకెట్‌తో



దినదినానికీ
చర్మసౌందర్యం అతిమనోహరం
అది కొత్త రెక్సోనా చమత్కారం
కొత్త రెక్సోనా—మీ చర్మానికి గుణకారి
RP.172-X34 TL